

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా





సంపుటి - 07 | సంచిక 180 | ఎడిటర్ : బరిగెల శివ | ఆదివారం 31, మే 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# మారని పగ.. తీరని ఆస్తుల దాహం!



తెలంగాణ ప్రజల మధ్య చిచ్చు పెడుతున్న ఆంధ్ర పాలకులు
ఆస్తులు పోతాయనే బాధనా... ప్రాంతాన్ని కాజేయాలనే మోసమా..
తెలంగాణ ప్రజలారా అప్రమత్తంగా ఉండండి
ప్రాంతీయేతరులు తెలంగాణ పైకి దూసుకొస్తున్నారు
12 ఏళ్లుగా లేని కపట ప్రేమ ఇప్పుడు ఎలా కలిగింది
పార్టీల పేరు చెప్పి తెలంగాణలో చొరబడితే పుట్టగతులుండవు జాగ్రత్త
ఎవరి ప్రాంతాన్ని వాళ్లు అభివృద్ధి పరచుకోవాలి
విభజన చట్టాల హక్కులను కాలరాస్తే ఊరుకునేది లేదు
మేధావులను కించపరచడం సహించరాని నేరం
తెలంగాణ ప్రాంతం అంటేనే జాతీయ ఉద్యమాలకు కేంద్ర బిందువు
డాక్టర్ బరిగెల శివ



డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్






**రాష్ట్ర విభజన చట్టంపై తూట్లు పోడుతున్నారు**

**తెలంగాణ ప్రాంతంపై పగరాజేస్తున్నారు**



**ప్రాంతాలుగా విడిపోయిన పగ చల్లారడం లేదు**

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

ప్రాణత్యాగాలతో పోరాడి తెచ్చుకున్న తెలంగాణపై కక్షగడితే సహించే ప్రసక్తే లేదని డాక్టర్ బరిగెల శివ ప్రత్యక్షంగా హెచ్చరించారు. 1954లోనే ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడాల్సిన తెలంగాణపై తీవ్రమైన కుట్రలు జరిగాయని 1969లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన ఉద్యమంలో 369 మంది తెలంగాణ వాదులు బుల్లెట్ తూటాలకు బలయ్యారని 1994లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన మరో ఉద్యమంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు ఉద్యోగాలు కోల్పోయారని 1981లో జరిగిన మరో ఉద్యమంలో రాజకీయ పార్టీల వైశ్యమ్య భేదాలు ఏర్పడ్డాయని 2001 నుండి జరిగిన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పోరాటంలో 2009 నుండి 2014 వరకు 1200 మంది తెలంగాణ విద్యార్థులు బలిపశువులయ్యారని ఉద్యోగులు నిరుద్యోగులు ప్రాణత్యాగాలు చేసుకున్నారని గుర్తు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రెండు ప్రాంతాలుగా విభాగింపబడి చట్టం చేయబడగా విభజన చట్టంలోని ప్రధాన అంశాలైన నీళ్లు నిధులు నియామకాలు ఇప్పటివరకు వాటాల వారీగా విభాగింపబడలేదని నేటికీ తెలంగాణ ప్రాంతాన్ని మోసం చేయడానికి ఆంధ్ర పాలకులు పెత్తనం చేస్తూ కుట్రలు చేస్తూనే ఉన్నారని తీవ్రంగా హెచ్చరించారు. అందులో ప్రధానంగా నారా చంద్రబాబు నాయుడు లాంటి సీనియర్ రాజకీయ నాయకుడు పవన్ కళ్యాణ్ లాంటి ప్రజా ఆదరణ కలిగిన నాయకుడు తెలంగాణ ప్రాంతంపై విరుచుకు పడడం వికారంగా ఉందన్నారు. ప్రాంతాలు వేరైనా భాష ఒక్కటైనందున తెలుగు ప్రజల బాగోగులు చూసుకోవలసిన బాధ్యత ఇరు రాష్ట్రాల పాలకులపై ఉంటుండగా తెలుగు రాష్ట్రాల్లో ప్రజలు అల్లాడిపోతుండగా రాజకీయ నాయకులు అందరూ మతాలను రెచ్చగొట్టే పనిలో పూర్తిగా

- మిగతా 2లో..

## ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రత్యేక కలయిక

సామాజిక సమస్యల పరిష్కారాన్ని దృష్టికి తీసుకెళ్లండి
ముఖ్యమంత్రి పర్సనల్ సెక్రటరీ అజిత్ రెడ్డిని
మర్యాదపూర్వకంగా కలిసిన
డాక్టర్ బరిగెల శివ,ఎస్.ఎస్. రాజు
ప్రజా సమస్యల పరిష్కారం, రాష్ట్ర అభివృద్ధి
సామాజిక న్యాయం,మీడియా రంగ అభివృద్ధిపై విస్తృత చర్చ
సీఎం పర్సనల్ సెక్రటరీ అజిత్ రెడ్డికి ప్రధాన సమస్యలు
వివరించడం జరిగింది
వినతులను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలకు
కృషి చేస్తానని అజిత్ రెడ్డి హామీ
రైతు వరి ధాన్యం కొనుగోలుక త్వరితగతిన
చర్యలు చేపట్టండి

3



## పోలీస్ శాఖను పటిష్ట పరుస్తున్న పోలీస్ బాస్

రాష్ట్ర ప్రయోజనాలు రాష్ట్ర శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టి సారించారు
పోలీస్ అలసత్వం పెను ప్రమాదాలను సృష్టిస్తుంది
రాష్ట్ర అష్ట పోలీస్ శాఖ అన్ని విధాల్లో రాణించాలి
షీ టీమ్స్ బలోపేతానికి పూర్తి భరోసా కల్పి స్తున్నాం
నిజాయితీ పోలీసింగ్ ప్రామాణికతను పెంచాలి
పోలీస్ అధికారులు నిజాయితీగా పని చేయాలి
రాష్ట్ర పోలీస్ శాఖలో లేని జోష్ పెంచుతున్న
రాష్ట్ర పోలీస్ బాస్
రాష్ట్ర పోలీస్ శాఖ లోని అన్ని విభాగాలతో వీడియో
కాన్ఫరెన్స్ నిర్వహించిన డిజిపి సివి ఆనంద్



3



## బాల్క సుమన్‌కు 14 రోజుల రిమాండ్

నాంపల్లి కోర్టు ఆదేశాలు చంచల్‌గూడా జైలుకు తరలింపు

2

## అవినీతి ఖాకీకి ఏసీబీ షాక్!

లంచం తీసుకుంటూ
రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డ
సైబర్ క్రైమ్ సీఐ మహేందర్



2



## స్పీకర్ పదవి కంటే మంత్రి పదవిపైనే గడ్డం ప్రసాద్ దృష్టి?

రాహుల్ గాంధీతో భేటీ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశం
మంత్రివర్గ విస్తరణ వేళ ఢిల్లీ బాట పట్టిన కాంగ్రెస్ నేతలు
మంత్రి పదవి కోసం అధిష్ఠానానికి విజ్ఞప్తి చేసినట్లు ప్రచారం
ఫిరాయింపుల వివాదం తన రాజకీయ భవిష్యత్తుపై ప్రభావం చూపిందా?
గడ్డం ప్రసాద్ భవితవ్యంపై ఉత్కంఠ..
హాట్ టాపిక్‌గా మారిన తెలంగాణ రాజకీయాలు

2

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# స్పీకర్ పదవి కంటే మంత్రి పదవిపైనే గడ్డం ప్రసాద్ దృష్టి?

**రాహుల్ గాంధీతో భేటీ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశం**
**మంత్రివర్గ విస్తరణ వేళ ఢిల్లీ బాట పట్టిన కాంగ్రెస్ నేతలు**
**మంత్రి పదవి కోసం అధిష్ఠానానికి విజ్ఞప్తి చేసినట్లు ప్రచారం**
**ఫిరాయింపుల వివాదం తన రాజకీయ భవిష్యత్తుపై ప్రభావం చూపిందా?**
**గడ్డం ప్రసాద్ భవితవ్యంపై ఉత్కంఠ..**
**హాట్ టాపిక్‌గా మారిన తెలంగాణ రాజకీయాలు**

**న్యూఢిల్లీ (జై భీమ్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ విస్తరణపై రాజకీయ వర్గాల్లో ఊహాగానాలు జోరుగా సాగుతున్న నేపథ్యంలో, తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. జూన్ నెలాఖరులో రాష్ట్ర మంత్రివర్గ ప్రక్షాళన, విస్తరణ జరిగే అవకాశాలు ఉన్నాయన్న ప్రచారం నేపథ్యంలో మంత్రి పదవిని ఆశిస్తున్న పలువురు కాంగ్రెస్ నేతలు ఢిల్లీకి వెళ్లి పార్టీ అధిష్ఠానాన్ని కలుస్తున్నారు. ఈ క్రమంలో గడ్డం ప్రసాద్ కుమార్ కూడా రాహుల్ గాంధీతో సమావేశం కావడం రాజకీయ చర్చలకు దారితీసింది. పార్టీ వర్గాల సమాచారం ప్రకారం,మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణలో తనకు అవకాశం కల్పించాలని గడ్డం ప్రసాద్ అధిష్ఠానాన్ని కోరినట్లు తెలుస్తోంది. ఇటీవల ఎమ్మెల్యేల ఫిరాయింపుల వ్యవహారంలో తనపై వచ్చిన విమర్శల కారణంగా రాజకీయంగా ఇబ్బందులు ఎదుర్కొన్నానని, ఆ పరిణామాలు తన ప్రతిష్ఠపై ప్రభావం చూపాయని ఆయన పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. ప్రస్తుతం రాష్ట్ర శాసనసభ స్పీకర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న గడ్డం ప్రసాద్ కుమార్, ప్రభుత్వంలో కార్యనిర్వాహక బాధ్యతలు చేపట్టాలనే ఆసక్తి వ్యక్తం చేస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. దీంతో స్పీకర్ పదవి కంటే మంత్రి పదవిపైనే ఆయన దృష్టి కేంద్రీకృతమైందా అనే చర్చ రాజకీయ వర్గాల్లో మొదలైంది. అయితే ఈ అంశంపై కాంగ్రెస్ పార్టీ నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. మంత్రివర్గ విస్తరణ, పునర్వ్యవస్థీకరణపై పార్టీ అధిష్ఠానం తీసుకునే నిర్ణయం కోసం నేతలు, కార్యకర్తలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మంత్రివర్గ విస్తరణ జరిగితే గడ్డం ప్రసాద్ కుమార్‌కు మంత్రి పదవి దక్కుతుందా? లేక స్పీకర్‌గా కొనసాగుతారా? అన్న ప్రశ్నకు సమాధానం రానున్న రోజుల్లో తేలనుంది. ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో ఇదే అంశం హాట్ టాపిక్‌గా మారింది.

# బాల్క సుమన్‌కు 14 రోజుల రిమాండ్

**నాంపల్లి కోర్టు ఆదేశాలు చంచల్‌గూడా జైలుకు తరలింపు**

**హైదరాబాద్ (జై భీమ్ న్యూస్)**



భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) సీనియర్ నాయకుడు,మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌కు నాంపల్లి న్యాయస్థానం 14 రోజుల న్యాయ నిర్బంధం విధించింది. కోర్టు ఆదేశాల మేరకు నాంపల్లి పోలీసులు ఆయనను చంచల్‌గూడా కేంద్ర కారాగారానికి తరలించారు. పోలీసులు నమోదు చేసిన కేసు ప్రకారం బాల్క సుమన్‌పై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)లోని 326(జి) 351(3) 353(1)(బి)55, 61(2)(ఎ) సెక్షన్లతో పాటు ప్రజా ఆస్తుల ధ్వంసం నిరోధక చట్టంలోని నాలుగో సెక్షన్ కింద కేసులు నమోదు చేశారు. అరెస్టు అనంతరం బాల్క సుమన్‌ను నాంపల్లి న్యాయస్థానంలో హాజరుపరచగా,ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం ఆయనకు 14 రోజుల న్యాయ నిర్బంధం విధించింది. అనంతరం పోలీసులు భద్రతా ఏర్పాట్ల మధ్య చంచల్‌గూడా జైలుకు తరలించారు. ఈ పరిణామం రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఒక ప్రముఖ రాజకీయ నాయకుడిపై పలు చట్టాల కింద కేసులు నమోదు కావడం, కోర్టు రిమాండ్ విధించడం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు, ఆరోపణల స్వరూపం,తదుపరి న్యాయపరమైన పరిణామాలపై మరింత సమాచారం కోసం అందరూ ఎదురుచూస్తున్నారు.

# మారని "పగ" తీరని "ఆస్తుల" దాహం

మొదటి పేజీ తరువాయి

నిమగ్నమైపోయారని ఎద్దేవ చేశారు.ప్రొఫెసర్ నాగేశ్వరరావు లాంటి సీనియర్ మేధావిని ఆంధ్ర ప్రాంతంలో కేసులోనికి లాగడమే తెలంగాణ రాష్ట్రాన్ని మరోసారి మోసగించడం కోసం చిచ్చు రాజేస్తున్నారని తెలంగాణ వాదులు గమనించాలని పిలుపునిచ్చారు.హైదరాబాద్ ప్రాంతం 2024తో ఉమ్మడి రాష్ట్రానికి కేంద్ర ప్రాంతంగా విడిపోయి తెలంగాణకు పూర్తి హక్కులు కల్పించబడటం వల్ల హైదరాబాద్ ప్రాంతాన్ని ఎలాగైనా సొంతం చేసుకోవాలని ఉమ్మడి రాష్ట్రంగా ప్రకటింప చేసుకోవాలని తెలంగాణ ప్రాంతంపై యుద్ధ ప్రాతిపదికన చిచ్చులు రేపడం ఆంధ్ర పాలకులకు కొత్తేమీ కాదన్నారు.ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సమైక్య ఆంధ్రప్రదేశ్ ఉద్యమానికి సహకరించినప్పటికిని ప్రాంతాలు విడిపోయాక ఒక్కరోజు కూడా తెలంగాణ ప్రాంతంపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడలేదనేది స్పష్టంగా తెలుస్తుందన్నారు.ఉన్నపాటుగా హైదరాబాద్ ప్రాంతంపై ఇంతటి కపట ప్రేమ ఎందుకు పుట్టుకొచ్చిందో తెలంగాణ ప్రాంతంలో చిచ్చులు రాజేస్తున్న ఆంధ్ర పాలకులు బహిరంగంగా తెలపాల్సిన అవసరం ఉందని హెచ్చరించారు.ప్రాంతాలు వేరై ప్రజల మధ్య ఇప్పుడిప్పుడే సత్సంబంధాలు కుదురుతుండగా ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడడం ఇకనైనా మానుకోవాలని హెచ్చరించారు.

**ఆంధ్ర పాలకుల కుట్రల్లో ఆగమగుతున్న తెలంగాణ..**

తెలంగాణ ప్రాంతంలో ఉన్నటువంటి వనరులపై ఆస్తుల సంపాదన ఆస్తుల మోజు తీరని ఆంధ్రపాలకులు తెలంగాణ రాష్ట్రంపై ఇప్పటికి ప్రత్యక్షపు పరోక్షపు రాజకీయాలు చేస్తూనే ఉన్నారని తీవ్రంగా దుయ్యపడ్డారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన మొదలుకొని తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ సాగు బడికి రావాల్సిన నీటిని రానివ్వకుండా కృష్ణ నది, నాగార్జునసాగర్, గోదావరి,లాంటి ప్రధాన నీటి ప్రాజెక్టుల గుండా తెలంగాణకు రావలసిన నీటి వాటను తీసుకొనివ్వకుండా అడ్డుపడడమే కాకుండా రైతులు పండించే వ్యవసాయ పంటకు తీవ్రమైన నష్టం వాటిల్లే విధంగా అన్ని విధాలుగా ఆటంకాలు సృష్టిస్తూ తెలంగాణ రైతాంగాన్ని ఇబ్బందుల పాలు చేస్తున్నారని తీవ్రంగా మండిపడ్డారు.తెలంగాణ రాష్ట్రానికి చెందిన పలు ప్రాంతాలను ఇప్పటికే ఆంధ్రలో కలుపుకొని తెలంగాణ విస్తీర్ణాన్ని బలవంతంగా లాక్కున్నారని తీవ్రంగా హెచ్చరించారు.వెనుకబడిన తెలంగాణ ప్రాంతాన్ని అభివృద్ధి జరగకుండా నియంత్రించగలిగితే ఆంధ్ర పాలకుల ఆగడాలకు సరియైన విధంగా న్యాయం జరుగుతుందని భావిస్తున్న ఆంధ్ర పాలకులు తెలంగాణ ప్రాంతంలో స్థిరంగా సంపాదించుకున్న ఆస్తులు అన్నిటిని కాపాడుకోవడం కోసం తెలంగాణపై రాక్షసత్వంతో కూడిన కుట్రని ఇంకా వదులుకోవటం లేదని తీవ్రంగా హెచ్చరించారు.ప్రాంతాలు వేరైనప్పుడు తెలంగాణ రాష్ట్రంలోనికి బలవంతంగా చొరబడాలని చూడడం తెలంగాణ ప్రాంత ప్రభుత్వం తీవ్రమైన నేరంగా పరిగణించాల్సి ఉండాల్సి ఉండేదన్నారు.రాష్ట్ర విభజన చట్టానికి విరుద్ధంగా రాజకీయ కార్యక్రమాలు చేస్తున్న ఆంధ్ర పాలకుల ఆగడాలను పూర్తిగా నశింపజేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు.ఆంధ్ర పాలకులు తెలంగాణ రాష్ట్రంలో పాతుకుపోవాలని చూస్తున్న కుట్రలను పూర్తిగా నిర్మూలిస్తూ రాజకీయాల పేరు మీద తెలంగాణలో జరుపబడే కార్యక్రమాలకు అనుమతులు నిరాకరిస్తూ తగిన గుణపాఠం చెప్పాలని తెలిపారు.70 ఏళ్లుగా తెలంగాణ ప్రాంతాన్ని దోచుకున్నది చాలక ఇప్పటికీ తెలంగాణ ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధి పనులలో క్లాస్ వన్ కాంట్రాక్టర్లంతా ఆంధ్రావాళ్లేనంటూ గుర్తు చేస్తూ తెలంగాణ ప్రాంతాన్ని తీవ్రంగా మోసం చేస్తున్నారని హెచ్చరించారు.న్యాయపరమైన చిక్కులు రాకుండా 2014 జూన్ 2 న కట్టదిట్టమైన సవరణలతో కూడిన రాష్ట్ర విభజన చట్టాన్ని ఏర్పాటు చేయగా ఆంధ్ర పాలకులు వాళ్లకు అనుగుణమైన విధానాలను బలపరచుకోవడం కోసం అవలంబించుకోవడం కోసం తెలంగాణ ప్రాంత రాజకీయాలపై ప్రభావాన్ని చూపిస్తున్నారని వాటి వల్ల క్రమక్రమంగా తెలంగాణలో స్థిరపడిపోవాలని తెలంగాణ ఆస్తులను దోచుకోవాలని తెలంగాణ వనరులను తెలంగాణ ప్రజలకు దక్కకుండా చేయాలని ఇప్పటికీ కనిపించని కుట్రలను చేస్తూనే ఉన్నారని అందులో భాగంగానే తెలంగాణ ప్రాంతంలో రాజకీయ కక్షలు రేపుతూ రాజకీయ గొడవలు రేపుతూ పబ్బం గడుపుకుంటున్నారని హెచ్చరించారు.ఆంధ్ర ప్రజలను సరైన పద్ధతిలో పాలించ చేతగాక తెలంగాణ ప్రాంతంపై కన్నేస్తున్నారని ఇప్పటికీ తెలంగాణ ప్రజలను ఇబ్బందులకు గురి చేయడానికి ఆంధ్ర పాలకుల అసలు రూపాలు బయటపడుతూనే ఉన్నాయని సూటిగా నిలదీశారు.

**ఆర్టికల్ 3 చట్టాన్ని ఆగం చేస్తున్నారు..**

రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 కల్పించిన హక్కులో భాగంగా తెలంగాణ ప్రాంతం ఏర్పడగా భారత రాజ్యాంగానికి విలువ నివ్వకుండా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును అధోగతి పాలు చేసే కుట్రలు చేస్తూ తెలంగాణ ప్రాంతం పై తీవ్రమైన మానసిక ఆర్థిక శారీరక ఆస్తుల సంపాదన రూపంలోని దాడులను ప్రేరేపిస్తూనే ఉన్నారని తీవ్రంగా హెచ్చరించారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రెండు మూడు రోజుల వ్యవధిలో ఇలాంటి కరుడుగట్టిన కుట్రలు జరుగుతుండడం వాటన్నింటినీ తీవ్రంగా పరిగణించాల్సి ఉందన్నారు.తెలంగాణ ప్రాంతంలోని ప్రతిపక్షాలు వాళ్ల వాళ్ల కార్యాచరణ రూపకంగా మాట్లాడుతున్న ప్రతి మాటను నేరారోపణ కోణంలో తెలంగాణ ప్రభుత్వం కేసులు కట్టడం కూడా ఆంధ్ర పాలకుల కుట్రలో భాగమేనన్నారు.తెలంగాణ ప్రాంతంపై వలసవాదులు ఆంధ్ర పాలకులు చేస్తున్న విపరీతమైన ఆరోపణలను పరిగణలోకి తీసుకొని కేసులు కట్టలేని తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ మేధావులను తెలంగాణ రాష్ట్రంలోని పలు పార్టీల నాయకులపై విపరీతంగా అణిచివేతకు పాల్పడుతుందని తెలంగాణ ప్రజలు తీవ్రమైన విమర్శలు గుప్పిస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ఆచార్య నాగేశ్వరరావు కృషి ఎంతో ఉంటుండగా ఆంధ్ర పాలకులు ఆచార్య నాగేశ్వరరావుపై చేస్తున్న కుట్రలను తెలంగాణ ప్రభుత్వం ఎందుకు తిప్పి కొట్టడం లేదంటూ సూటిగా ప్రశ్నించారు.ప్రాంతం వేరైనా తెలంగాణ ప్రాంతంలోని మేధావి వర్గంపై ఆంధ్ర పాలకుల దాడులు ఎందుకు పెరిగిపోతున్నాయంటూ సూటిగా నిలదీశారు.హైదరాబాద్ ప్రాంతంలో ఆంధ్ర ప్రాంతానికి చెందిన పాలకులు ఇప్పటికీ స్థానికంగా నివాసం ఉంటూనే భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను ఆర్టికల్ 3 రూపకంగా ఏర్పడిన తెలంగాణను రాజ్యాంగ విరుద్ధంగా హైదరాబాద్ ప్రాంతాన్ని సమపాల్లుగా పంచుకోవడం కోసం విపరీతమైన కుట్రలు పన్నుతున్నారని దానంతటిని తెలంగాణ ప్రజలు ఇప్పటికి తిప్పి కొడుతూనే ఉన్నారని కానీ రాజకీయ పార్టీలు మాత్రం ఆంధ్ర పాలకుల కుట్రలకు కృషి చేస్తూనే వున్నారని అన్నారు.

**తెలంగాణ ఆత్మగౌరంపై దెబ్బ కొడుతున్నారు..**


70 ఏళ్లుగా తెలంగాణ ప్రాంతంపై తెలంగాణ, ప్రాంత ఆత్మగౌరంపై ఆంధ్ర పాలకులు ఆంధ్ర ప్రాంతానికి చెందిన సుసంపన్నులు ఎంతటి దాడులకు పాల్పడుతున్నారో తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాలు గడుస్తున్న ఆంధ్ర పాలకుల అసలు రూపాలు తెలంగాణ రాష్ట్రంపై తీవ్ర నష్టాన్ని వాటిల్ల చేస్తున్నప్పటికీ తెలంగాణ ప్రాంత ప్రజలు ఆంధ్ర పాలకుల అసలు రూపాలను గుర్తించలేకపోతున్నారని గుర్తు చేశారు.అన్నిటికన్నా ప్రధానంగా ఆంధ్ర పాలకుల మీడియా తెలంగాణ ప్రజల ఆత్మగౌరవని తెలంగాణ ప్రాంత అభిమానాన్ని తీవ్రంగా కించపరుస్తూ తెలంగాణకు గుండెకాయ లాంటి ప్రధాన ప్రాంతమైన హైదరాబాదులో స్థిరపడిపోయి ఆంధ్ర పాలకుల ఆగడాలను నిరంతరం కొనసాగించడానికి తెలంగాణ ప్రాంతంలో సాధన పనిముట్లుగా పనిచేస్తున్నారని తీవ్రంగా హెచ్చరించారు.దానివల్ల తెలంగాణ ప్రాంతంలోని తెలంగాణకు చెందిన ప్రధాన మీడియాలు ఆంధ్ర పాలకులు ఆగడాలపై ఆధారాలతో విరుచుకుపడుతూ తెలంగాణ ప్రజలను ఆయత్తపరుస్తున్న ప్రతి సందర్భంలో ఆంధ్ర మీడియా తెలంగాణ ప్రాంతంపై తీవ్రమైన విషయం గక్కుతుందని గుర్తు చేశారు.తెలంగాణ ప్రాంతాన్ని తెలంగాణ ప్రాంత పార్టీలను తెలంగాణ ప్రాంత రాజకీయాలను తెలంగాణ ప్రాంత రాజకీయ నేతలను తెలంగాణ ప్రాంతం మీడియాను తెలంగాణ ప్రాంత రైతన్నలను తెలంగాణ ప్రాంత జర్నలిజంను తెలంగాణ ప్రాంత కార్మికులను,తెలంగాణ ప్రాంత విలువలను పూర్తిస్థాయిలో దెబ్బ కొట్టే విధంగా ఆంధ్ర మీడియా తెగ గాబర పడుతూ ఉబలాటంతో కూడిన ఆరాటాలను బలపరుచుకుంటుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు భారత రాజ్యాంగాన్ని గౌరవించుకుంటూ దేశానికి ప్రపంచానికి ఆదర్శంగా నిలవడం కోసం బలంగా నిలబడుతున్న సందర్భంలో ఆంధ్ర పాలకులు భారత రాజ్యాంగాన్ని అవమాన పరుస్తూ మతాల రూపంలో కులాల రూపంలో ప్రజలపై ప్రాంతాల రూపంలోని విభేదాలను రెచ్చగొడుతూ నేటికీ తెలంగాణ రాష్ట్రంలోని ఆస్తులను కాజేసే కుట్రలు చేస్తూనే ఉన్నారని హెచ్చరించారు.12 సంవత్సరాలు గడుస్తున్న విభజన చట్టంలోని హక్కులు ఫలించకపోవడం ఆంధ్ర పాలకుల రాజకీయ పెత్తనమేనని గుర్తు చేశారు.విద్యాపరమైన విషయంలో చట్టపరమైన విషయంలో రాగద్వేషాలు రెచ్చగొట్టే విషయంలో ఆంధ్ర పాలకులు వాళ్ల శక్తియుక్తుల్ని తెలంగాణ ప్రాంతంపై ఉపయోగిస్తూనే ఉన్నారని గుర్తు చేశారు.ఆంధ్ర ప్రాంతంలోని సాధారణ ప్రజలు తెలంగాణ ప్రజలకు ఏ విధమైనటువంటి ఇబ్బందులు కల్పించలేకపోతున్నట్టు తెలుస్తున్నప్పటికీ కేవలం పట్టెడంత మంది పాలకులు హైదరాబాదులోని ఆస్తుల సంపాదన బెడదపై బెంగ పెట్టుకొని రాష్ట్రాన్ని విడిచి వెళ్లకుండా ప్రాంతాన్ని రెచ్చగొడుతూ ప్రాంతంలోని ప్రజలపై ప్రాంతంలో నాయకులపై విపరీతమైన కుట్రలు చేస్తున్నారని వాటన్నిటిని తెలంగాణ ప్రజలు తెలంగాణ మేధావులు తెలంగాణ ఉద్యమకారులు తెలంగాణ విద్యార్థి నేతలు తెలంగాణ జర్నలిస్టులు తెలంగాణ ప్రభుత్వ పెద్దలు,తెలంగాణ రాష్ట్రంలోని అన్ని పార్టీల నాయకులు ఉన్నత స్థాయిలో తిప్పి కొట్టాలని లేదంటే తెలంగాణ రాష్ట్రం మరొక్కసారి ఆంధ్ర పాలకుల చేతిలో పెద్ద ఎత్తున మోసపోయే ఆస్కారం ఉంటుందని గుర్తు చేశారు.ఆంధ్ర పాలకులు తెలంగాణ ప్రాంతంపై కపటమైన ప్రేమను చూపిస్తూనే కరుడుగట్టిన కుట్రలను పన్నుతున్నారని మరొకసారి గుర్తు చేశారు.ఇకపై ఆంధ్ర పాలకుల కుట్రలను తిప్పికొట్టడంలో తెలంగాణ వాదులు పూర్తిస్థాయిలో సంసిద్ధులై ఉండాలని పిలుపునిచ్చారు.

# అవినీతి ఖాకీకి ఏసీబీ షాక్!

**లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డ సైబర్ క్రైమ్ సీఐ మహేందర్**

**హైదరాబాద్(జై భీమ్ న్యూస్)**

ప్రజలను రక్షించాల్సిన ఖాకీనే అవినీతి ఊబిలో కూరుకుపోయిన ఘటన వెలుగులోకి వచ్చింది. నాంపల్లిలోని సైబర్ క్రైమ్ బ్యూరోలో విధులు నిర్వహిస్తున్న సీఐ మహేందర్ లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కిన ఘటన సంచలనంగా మారింది. బాధితుల నుంచి లక్షల రూపాయలు డిమాండ్ చేస్తున్నట్లు వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా రంగంలోకి దిగిన అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు పక్కా ప్రణాళికతో నిర్వహించిన ఆపరేషన్‌లో సీఐ మహేందర్‌ను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. దాడుల సందర్భంగా సీఐ మహేందర్ వద్ద లెక్కల్లో చూపని రూ.13 లక్షల నగదు, విలువైన బంగారు ఆభరణాలు, అలాగే పలు ఆస్తి పత్రాలను ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆస్తుల మూలాలపై అధికారులు లోతైన విచారణ చేపట్టినట్లు సమాచారం. సైబర్ నేరాల బాధితులకు న్యాయం చేయాల్సిన బాధ్యతలో ఉన్న అధికారి అవినీతి ఆరోపణలతో పట్టుబడటం పోలీసు శాఖలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ ఘటనతో సైబర్ క్రైమ్ బ్యూరోలోని ఇతర వ్యవహారాలపై కూడా ఏసీబీ అధికారులు దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన అధికారులు లంచాలకు అలవాటు పడితే చట్టంపై ప్రజల నమ్మకం దెబ్బతింటుందని సామాజిక వర్గాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. అవినీతికి పాల్పడే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. "చట్టాన్ని కాపాడాల్సిన చేతులే లంచాలు తీసుకుంటే... ప్రజలకు న్యాయం ఎవరు చేస్తారు?" అనే ప్రశ్న ఇప్పుడు సమాజం ముందుంది. అవినీతికి పాల్పడిన వారెవ్వరైనా చట్టం ముందు తప్పించుకోలేరని ఈ ఘటన మరోసారి స్పష్టం చేసింది.



Press Note No. 86 Date: 30.05.2026

**INSPECTOR OF POLICE, CYBER CRIME POLICE STATION, TELANGANA CYBER SECURITY BUREAU IS IN ACB NET**

A Case is registered against the Accused Officer Sri Bathula Mahendar, Inspector of Police, TG Cyber Security Bureau, Hyderabad for Criminal Misconduct. The AO had earlier demanded the bribe amount of Rs.9,00,000/- from the complainant for doing an official favour, i.e., not to involve the complainant's family members and friends in the Cyber Fraud Case registered at CCPS, TGCSB, Hyderabad. In furtherance of the said demand, the AO had already accepted the part payment of bribe amount of Rs.5,00,000/- by cash from the complainant.

Subsequently, on 30.05.2026, the AO again demanded and threatened the complainant for the remaining bribe amount of Rs.4,00,000/- at his office. The Central Investigation Unit (CIU) Team of ACB apprehended him at his office. Thus, the AO acted improperly and dishonestly to obtain undue advantage for himself.

Searches were conducted at the residence of the AO. During the searches, unaccounted cash amounting to Rs.13,00,000/-, gold ornaments, and certain property documents were found and seized. Further verification regarding the AO's assets is under progress.

Therefore, the AO is arrested and will be produced before the Hon'ble I Addl. Special Judge for SPE & ACB cases, Nampally for judicial remand. The case is under investigation. The details of complainant are withheld for security reasons.

**CELL PHONE NUMBER -1064 (TOLL FREE NUMBER):**
In case of demand of bribe by any Public Servant, the public are requested to contact Toll Free Number of ACB i.e., 1064 for taking action as per Law. ACB Telangana can also be contacted through social media platforms whatsapp (9440446106), facebook (Telangana ACB), X/formerly twitter (@Telangana ACB). The QR Code of ACB is displayed in all Government offices and prominent public to contact ACB, Telangana. The name and details of the victim/complainant will be kept secret.

Sindhu Sarma 30/5
Joint Director (CZ),
I/c Joint Director (CIU),
Anti-Corruption Bureau,
TG., Hyderabad.

# నో ఫ్రెండ్లీ పోలీసింగ్... స్ట్రాంగ్ పోలీసింగ్

నేరస్థుడి కళ్లలో భయం కనిపించాలి,
నిరపరాధి గుండెల్లో భరోసా నిలవాలి.

చట్టం ముందు బంధుత్వం కాదు,
పదవి, పలుకుబడి, డబ్బు కాదు.

తప్పు చేసినవాడికి తలవంచే ఖాకీ కాదు,
నిజం కోసం నిలబడే ఉక్కు సంకల్పం ఖాకీ.

నో ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటే క్రూరత్వం కాదు,
నేరంపై రాజీలేని యుద్ధం.

సమాజాన్ని విషపూరితం చేసే చేతులకు,
చట్టం అనే సంకెళ్లు తప్పనిసరి.

ప్రజల కన్నీటి వెనుక నేరస్థుడి నీడ ఉంటే,
ఆ నీడను వెంటాడి వెలుగులోకి తెచ్చేదే
పోలీసింగ్.

నేరానికి నవ్వితే న్యాయం ఏడుస్తుంది,
నేరాన్ని అణిచితే సమాజం నవ్వుతుంది.

ఖాకీ రంగు కేవలం వస్త్రం కాదు,
రాజ్యాంగం ఇచ్చిన బాధ్యత.

నేరస్థుడికి స్నేహహస్తం కాదు,
చట్టం చూపించే కఠిన హస్తం కావాలి.

ఎందుకంటే...

ఒక నేరస్థుడితో స్నేహం చేస్తే
వందమంది అమాయకుల భవిష్యత్తు
ప్రమాదంలో పడుతుంది.

ఒక నేరాన్ని ఉపేక్షిస్తే
వంద నేరాలకు తలుపులు తెరుచుకుంటాయి.

అందుకే...

ప్రజలకు ప్రేమతో,
బాధితులకు అండగా,
నేరస్థులకు హెచ్చరికగా,
చట్టానికి కాపలాదారుగా...

మా నినాదం ఒక్కటే


"ప్రజలకు ఫ్రెండ్లీ...

నేరస్థులకు డెడ్లీ...

నో ఫ్రెండ్లీ పోలీసింగ్...


స్ట్రాంగ్ పోలీసింగ్!"

కరణం, శివానంద్
సి ఐ డి, హైదరాబాద్,
9963135007



# ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రత్యేక కలయిక

**సామాజిక సమస్యల పరిష్కారాన్ని దృష్టికి తీసుకెళ్లండి**
**ముఖ్యమంత్రి పర్సనల్ సెక్రటరీ అజిత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన డాక్టర్ బరిగెల శివ,ఎస్.ఎస్. రాజు**
**ప్రజా సమస్యల పరిష్కారం, రాష్ట్ర అభివృద్ధి సామాజిక న్యాయం,మీడియా రంగ అభివృద్ధిపై విస్తృత చర్చ**
**సీఎం పర్సనల్ సెక్రటరీ అజిత్ రెడ్డికి ప్రధాన సమస్యలు వివరించడం జరిగింది**
**వినతులను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలకు కృషి చేస్తానని అజిత్ రెడ్డి హామీ**
**రైతు వరి ధాన్యం కొనుగోలుక త్వరితగతిన చర్యలు చేపట్టండి**





**హైదరాబాద్(జై భీమ్ న్యూస్)**

ముఖ్యమంత్రి పర్సనల్ సెక్రటరీ అజిత్ రెడ్డిని జై భీమ్ టీవీ ఫౌండర్,చైర్మన్ డాక్టర్ బరిగెల శివ, రాజా ఇన్ఫ్రా డెవలపర్స్ ఫౌండర్ అండ్ చైర్మన్ ఎస్.ఎస్.రాజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయం, అట్టడుగు వర్గాల సమస్యలు, యువత ఉపాధి అవకాశాలు, మీడియా రంగ అభివృద్ధి తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ప్రజలకు నేరుగా ఉపయోగపడే అభివృద్ధి కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా అమలయ్యేలా చర్యలు చేపట్టాల్సిన అవసరాన్ని వివరించారు. అలాగే సమాజంలోని వెనుకబడిన వర్గాల అభ్యున్నతి, ప్రజా సమస్యల సత్వర పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరే విధానాలపై తమ సూచనలు, అభిప్రాయాలను వెల్లడించారు. వారి వినతులు, సూచనలను శ్రద్ధగా విన్న అజిత్ రెడ్డి సంబంధిత అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యల కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని, ప్రజలకు మేలు చేసే ప్రతి అంశాన్ని సానుకూలంగా పరిశీలిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బరిగెల శివ మాట్లాడుతూ సమాజంలోని అణగారిన వర్గాల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. ఎస్.ఎస్. రాజు మాట్లాడుతూ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం, ప్రజలు, సామాజిక సంస్థలు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.స్నేహపూర్వక వాతావరణంలో జరిగిన ఈ భేటీ ప్రజా ప్రయోజన అంశాలపై సానుకూల చర్చలకు వేదికగా నిలిచింది.

# పోలీస్ శాఖను పటిష్ట పరుస్తున్న పోలీస్ బాస్





**రాష్ట్ర ప్రయోజనాలు రాష్ట్ర శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టి సారించారు**
**పోలీస్ అలసత్వం పెను ప్రమాదాలను సృష్టిస్తుంది**
**రాష్ట్ర అష్ట పోలీస్ శాఖ అన్ని విధాల్లో రాణించాలి**
**షీ టీమ్స్ బలోపేతానికి పూర్తి భరోసా కల్పిస్తున్నాం**
**నిజాయితీ పోలీసింగ్ ప్రామాణికతను పెంచాలి**
**పోలీస్ అధికారులు నిజాయితీగా పని చేయాలి**
**పోలీస్ శాఖ కోసం ప్రభుత్వం కావాల్సిన నిధులు మంజూరు చేసింది**
**పోలీస్ శాఖ బెనిఫిట్స్ డోకా లేదు**
**రాష్ట్ర పోలీస్ శాఖలో లేని జోష్ పెంచుతున్న రాష్ట్ర పోలీస్ బాస్**
**పేద ప్రజలకు అన్ని విధాల సేవలు అందించడం కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు**
**రాష్ట్ర పోలీస్ శాఖలోని అన్ని విభాగాలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన డిజిపి సివి ఆనంద్**

**హైదరాబాద్, మే 30 జై భీమ్ న్యూస్:-**

రాష్ట్రంలో శాంతిభద్రతలను సమర్థవంతంగా పరిరక్షించడంతో పాటు ప్రజలకు అత్యున్నత ప్రమాణాలతో కూడిన, జవాబుదారీతనంతో కూడిన సేవలను అందించేందుకు తెలంగాణ పోలీస్ శాఖలో సమూల సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉందని రాష్ట్ర డిజిపి శ్రీ సివి ఆనంద్ అభిప్రాయపడ్డారు. శనివారం ఆయన రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పోలీస్ కమిషనర్లు, ఎస్పీలు, డీఎస్పీలు, ఏసీపీలు, సీఐలు, ఎస్ఐలు, 'సమర్థవంతమైన పోలీసింగ్ ప్రమాణాల అవలంబన' అనే అంశంపై ఉన్నత స్థాయి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ.. పోలీస్ శాఖ పనితీరుపై రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. మారుతున్న సామాజిక పరిస్థితులు, కొత్త సవాళ్లకు అనుగుణంగా పోలీస్ శాఖ ప్రస్తుత పనితీరులో మార్పు రావాలని ప్రభుత్వం ఆశిస్తోందని డీజీపీ పేర్కొన్నారు. విధుల్లో నిర్లక్ష్యం, నిబంధనల ఉల్లంఘన, పైఅధికారుల పట్ల గౌరవం లేకపోవడం, అవినీతి వంటి ప్రతికూల ధోరణులకు అడ్డుకట్ట వేయాలని స్పష్టం చేశారు. పోలీసు సేవలందింపులో గణనీయమైన మార్పు తీసుకురావాలన్నారు. ఉన్నతాధికారుల నుంచి కింది స్థాయి సిబ్బంది వరకు ప్రతి ఒక్కరూ కఠిన క్రమశిక్షణ పాటించాలన్నారు. గడిచిన మూడు దశాబ్దాలుగా రాష్ట్ర పోలీస్ యంత్రాంగం ప్రధానంగా మావోయిజం, నక్సలిజం అణచివేతపైనే దృష్టి సారించిందని డీజీపీ గుర్తుచేశారు. గత 15 ఏళ్లుగా నక్సల్స్ ప్రభావం దాదాపుగా తగ్గిపోయినందున.. ప్రస్తుత పోలీసింగ్ అవసరాలకు అనుగుణంగా గ్రేహౌండ్స్, ఎస్ఐబి వంటి ప్రత్యేక విభాగాల ప్రాధాన్యతను పునఃసమీక్షించి, వాటిని పునర్వ్యవస్థీకరించే సమయం వచ్చిందన్నారు. యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న మత్తుపదార్థాల (నార్కోటిక్స్) నిర్మూలనకు అధికారులు గట్టిగా కృషి చేయాలని, ఇటీవలి కాలంలో విపరీతంగా పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు చర్యలు తీవ్రతరం చేయాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా ట్రాఫిక్ నిర్వహణ, రహదారి భద్రతా ప్రమాణాలను క్రమబద్ధీకరించడానికి త్వరలోనే 'ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ అండ్ రోడ్ సేఫ్టీ బ్యూరో'ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. అలాగే ప్రజారోగ్య రక్షణ కోసం ఆహార కల్తీ నిరోధక విభాగాన్ని (ఫుడ్ అడల్టరేషన్ వింగ్), ప్రభుత్వ ఆదాయానికి గండిపడకుండా చూసేందుకు 'విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్' విభాగంలో ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. మహిళల భద్రత, బాలల అక్రమ రవాణా నిరోధానికి పెద్దపీట వేయాలని, ఈ విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని డీజీపీ స్పష్టం చేశారు. భరోసా కేంద్రాలు, షీ టీమ్స్‌ను మరింత బలోపేతం చేయాలన్నారు. పోలీస్ స్టేషన్లలో సీసీటీఎన్ఎస్ (సీసీటిఎన్ఎస్ 2.0) సాఫ్ట్‌వేర్, ఇతర సాంకేతిక పరిజ్ఞానాల అమలు సరిగా లేకపోవడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. సాంకేతిక వ్యవస్థలను నిరంతరం పర్యవేక్షించేందుకు సీఐడీ డీజీ, టెక్నికల్ సర్వీసెస్ డీజీల పర్యవేక్షణలో యువ ఐపీఎస్ అధికారులతో కూడిన ప్రత్యేక 'డీజీపీ టెక్ టీమ్'ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. డేటా విశ్లేషణ, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు 'హాక్ ఐ ఆల్ట్రా', 'టీజీ-కాప్ ఆల్ట్రా' వంటి అధునాతన అప్లికేషన్లను ప్రవేశపెడతామన్నారు. పోలీస్ శాఖలో అంతర్గత క్రమశిక్షణ అత్యంత కీలకమని, కింది స్థాయి అధికారులు ఎల్లప్పుడూ పైఅధికారులకు తగిన గౌరవం ఇస్తూ, తోటి సిబ్బందితో సమన్వయం కలిగి ఉండాలని సూచించారు. అధికారులు కేవలం పర్యవేక్షకులుగా కాకుండా నిజమైన నాయకులుగా పనిచేయాలన్నారు. శాంతిభద్రతలను కాపాడేటప్పుడు అత్యున్నత నైతిక విలువలు పాటించాలని, ప్రజాప్రతినిధులకు తగిన గౌరవం ఇవ్వాలని స్పష్టం చేశారు.అన్ని జిల్లాల సీపీలు, ఎస్పీలు ప్రతి నెలా 15వ తేదీ లోపు క్రైమ్ రివ్యూ (నేరాల సమీక్ష) సమావేశాలు నిర్వహించాలని, ఆ నివేదికలను అదే నెల 20వ తేదీ లోపు డీజీపీ కార్యాలయానికి, సీఐడీకి పంపాలని ఆదేశించారు. జిల్లాల్లో అధికారుల పనితీరును నిరంతరం పర్యవేక్షించి, మార్గదర్శకత్వం చేయడానికి నలుగురు ప్రత్యేక డీఐజీలను నియమించాలని యోచిస్తున్నట్లు తెలియజేశారు. ప్రతి యూనిట్ అధికారి నెలకు కనీసం రెండు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, ఆ వివరాలను స్వహస్తాలతో రికార్డు చేయాలని స్పష్టం చేశారు. వార్షిక తనిఖీలు, క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తూ ప్రజలతో సత్సంబంధాలు పెంపొందించుకోవాలన్నారు. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు వీలుగా.. ప్రతి పోలీస్ యూనిట్ ప్రతిరోజూ మధ్యాహ్నం 3:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు బాధితుల కోసం సమయాన్ని కేటాయించడం తప్పనిసరి అని ఆదేశించారు.పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని డీజీపీ హామీ ఇచ్చారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో పెండింగ్‌లో ఉన్న సుమారు రూ6,000 కోట్ల రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఇతర బకాయిలపై ఇటీవలే ముఖ్యమంత్రితో జరిపిన సమావేశంలో సానుకూల నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఇప్పటికే రూ2,000 కోట్లు విడుదలయ్యాయని, మిగిలిన రూ4,000 కోట్లను త్వరలో విడతల వారీగా విడుదల చేస్తారని వెల్లడించారు. పెండింగ్ బకాయిలపై సిబ్బంది ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, త్వరలోనే అన్ని ప్రయోజనాలు అందుతాయని భరోసా ఇచ్చారు. ఈ ఉన్నత స్థాయి సమావేశంలో డీజీలు మహేష్ ఎం. భగవత్, వి.వి. శ్రీనివాసరావు, చారు సిన్హాలు ఆయా విభాగాల పనితీరును వివరించారు. ఎస్పీఎఫ్ డీజీ స్వాతి లక్రా, ఐజీలు చంద్రశేఖర్ రెడ్డి, రమేష్ నాయుడు, గజరావ్ భూపాల్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పోలీస్ కమిషనర్లు, ఎస్పీలు, స్టేషన్ హౌస్ ఆఫీసర్లు (ఎస్ హెచ్‌ఓలు), ఉన్నతాధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

# వికారాబాద్ పట్టణంలో పోలీసుల స్పెషల్ డ్రైవ్

**గంజాయి, మద్యం సీజ్..**
**తప్పిపోయిన బాలుడు సురక్షితంగా తల్లిదండ్రుల చెంతకు**





**వికారాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్:**

జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐ పి ఎస్ ఆదేశాల మేరకు, వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాల నియంత్రణ మరియు శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా వికారాబాద్ డీఎస్పీ అంజయ్య ఆధ్వర్యంలో భారీ ప్రత్యేక తనిఖీలు (స్పెషల్ డ్రైవ్ ) నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా పట్టణంలోని ఒక నిర్మానుష్య ప్రదేశంలో గంజాయి సేవిస్తున్న ఒక వ్యక్తిని పట్టుకొని, అతని వద్ద నుండి సుమారు 2 గ్రాముల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా, ఇందిరానగర్ కాలనీలో కొందరు యువకులు ఒక ఇంటి ముందు గుమిగూడి మద్యం సేవిస్తుండగా గమనించిన పోలీసులు, సదరు ఇల్లాన్ని తనిఖీ చేసి అక్కడ అక్రమంగా నిల్వ ఉంచిన 55 బీర్ బాటిల్లు, 43 క్వాటర్ ల మద్యం సీసాలను సీజ్ చేశారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న పలు లాడ్జీలను పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ క్రమంలో రైల్వే స్టేషన్ పరిసరాల్లో అనుమానాస్పదంగా తిరుగుతున్న 15 సంవత్సరాల మైనర్ బాలుడిని పోలీసులు గుర్తించి విచారించగా అతని పేరు శ్రీకాంత్, రుక్మాపూర్, పెద్దేముల్ మండలం నివాసిని అని, అతడు ఇంట్లో నుండి పారిపోయి వచ్చినట్లు తేలింది. డీఎస్పీ అంజయ్య తక్షణమే స్పందించి బాలుడి తల్లిదండ్రులకు ఫోన్ ద్వారా సమాచారం అందించి, వారిని పిలిపించి బాలుడిని సురక్షితంగా అప్పగించారు. దీంతో బాలుడి తల్లిదండ్రులు పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పాపిలోన్ డివిజన్ బృందంతో కలిసి జరిపిన తనిఖీల్లో హైదరాబాద్ వెళ్ళేందుకు రైల్వే స్టేషన్ వద్ద వేచి ఉన్న నార్సింగి పోలీస్ స్టేషన్ లో వాహనం దొంగతనం చేసిన కేసులోని పాత నేరస్థుడిని పోలీసులు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన వ్యక్తులందరిపై సమగ్ర విచారణ జరుపుతున్నామని, చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ అంజయ్య స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో వికారాబాద్ ఎస్హెచ్ఓ (ఎస్ హెచ్ ఓ) రఘు కుమార్, క్యూఆర్టీ (క్యూ ఆర్ టీ) బృందం, వికారాబాద్ క్రైమ్ టీమ్ మరియు బ్లూకోల్ట్స్ (బీసీ) సిబ్బంది, పోలీస్ స్టేషన్ ఇతర సిబ్బంది సంయుక్తంగా పాల్గొన్నారు.

# పార్టీ సంస్థాగత నిర్మాణం, జీబీప కార్పొరేషన్ ఎన్నికల సమావేశం

**బెంగళూరుకు వచ్చిన రిపబ్లికన్ సేన పార్టీ అధ్యక్షుడు బి.ఆర్. అంబేద్కర్ మనవడు ఆనంద్ రాజ్**



**బెంగళూరు జై భీమ్ న్యూస్ :**

రిపబ్లికన్ సేన జాతీయ అధ్యక్షుడు డా. బి.ఆర్. అంబేద్కర్ మనవడు ఆనంద్ రాజ్ అంబేద్కర్, రిపబ్లికన్ సేన జాతీయ ప్రధాన కార్యదర్శి సంజు బూదర్, కర్ణాటక సమరస్య కమిటీ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు కన్నాలి కృష్ణప్ప పార్టీ సంస్థాగత నిర్మాణం మరియు జీబీఏ-ఐదు కార్పొరేషన్ల ఎన్నికల ముందు-ఎన్నికల సమావేశాన్ని బెంగళూరులో నిర్వహించారు. ఈ సందర్భంగా, అంబేద్కర్ మనవడు ఆనంద్ రాజ్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బి.ఆర్. అంబేద్కర్ పవిత్ర గ్రంథాన్ని దేశానికి అంకితం చేశారు. నేడు సమాజంలో మార్పు తీసుకురావాలంటే, సంఘటితమై రాజకీయంగా అధికారాన్ని చేజిక్కించుకోవాలి. రాష్ట్రంలో రిపబ్లికన్ సేనకి మంచి స్పందన ఉంది. పార్టీ సిద్ధాంతాన్ని ప్రతి గ్రామంలో, పల్లెటూరులో మరియు నగరంలో ప్రజలకు తెలియజేయాలి, మరియు అధిక సంఖ్యలో ప్రజలు పార్టీ సభ్యులుగా నమోదు చేసుకోవాలి. బెంగళూరు నగర గ్రేటర్ బెంగళూరు అథారిటీ ( జిబిఎ ) ఎన్నికలు త్వరలో రానున్నాయి. మా పార్టీ 369 స్థానాలకు మంచి అభ్యర్థులను నిలబెడుతుంది. మా పార్టీ అధికారంలోకి వస్తే, బెంగళూరు నగర అభివృద్ధికి తీవ్రంగా కృషి చేస్తుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా భీమ ప్రజాసంఘ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు వైట్‌ఫీల్డ్ మురుగేశ్, నాయకులు లేబర్ రాష్ట్ర అధ్యక్షుడు కవెరప్ప, కె.ఆర్.ఎస్. రాష్ట్ర అధ్యక్షుడు ప్రజ్వల్, సుహైల్, రవిచంద్ర, బసిరు, గౌరీశంకర్ లోకేష్ మరియు అనేక ఇతర నాయకులు హాజరయ్యారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# త్వరలో ప్లాస్టిక్ కరెన్సీ నోట్లు


**తడిసినా, మడతపెట్టినా దెబ్బతినవు..**
**చిరిగిపోవు నకిలీ నోట్లకు చెక్‌పెట్టేలా ప్రత్యేక భద్రతా ఫీచర్లు**
**ఎక్కువ కాలం మన్నిక.. ముద్రణ వ్యయం ఆదా**




**ఢిల్లీ 30 మే 2026(జై భీమ్ న్యూస్)**

ఇప్పటికే కసరత్తు ముమ్మరం చేసిన (రిజర్వు బ్యాంకు )సరికొత్త ప్లాస్టిక్ నోట్ల ప్రత్యేకతలు సాధారణ కాగితపు నోట్లతో పోలిస్తే ప్లాస్టిక్ (పాలిమర్) నోట్లు ఎంతో ఆధునికమైనవి మరియు మన్నికైనవి.మన్నిక: ఈ నోట్లు నీటిలో తడిసినా, అనుకోకుండా మడతలు పడినా పాడవవు. సాధారణంగా కాగితపు నోట్లు చిరిగిపోయినట్లు ఇవి అంత సులభంగా చిరిగిపోవు. నకిలీ నోట్ల నియంత్రణ: కరెన్సీ నకిలీల నిరోధానికి ఈ నోట్లలో అత్యాధునిక సాంకేతికతతో కూడిన ప్రత్యేక ( భద్రతా ఫీచర్లను ) పొందుపరుస్తున్నారు. పర్యావరణ హితం ఒ వ్యయ నియంత్రణ: ఇవి ఎక్కువ కాలం మనుగడలో ఉండటం వల్ల పదే పదే కొత్త నోట్లను ముద్రించాల్సిన అవసరం తగ్గుతుంది. దీనివల్ల కేంద్ర ప్రభుత్వానికి మరియు ఆర్‌బీఐకి ముద్రణ వ్యయం భారీగా ఆదా అవుతుంది ( ఆర్‌బీఐ ) ముమ్మర కసరత్తు ఈ సరికొత్త ప్లాస్టిక్ నోట్లను మార్కెట్లోకి తీసుకురావడానికి భారత రిజర్వు బ్యాంకు ఇప్పటికే అంతర్గత కసరత్తును వేగవంతం చేసింది.నివేదికల ప్రకారం, 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక ప్రణాళికల్లో భాగంగా కరెన్సీ నిర్వహణలో మార్పులపై ఆర్‌బీఐ దృష్టి పెట్టింది.దేశవ్యాప్తంగా ప్లాస్టిక్ నోట్లను ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టేందుకు అనువైన వాతావ్రియ పరిస్థితులు, ప్రజల వినియోగ తీరుపై నిపుణుల కమిటీలతో అధ్యయనం ేయిస్తోంది.ఏయే నోట్లు మొదట రానున్నాయి?ప్రారంభ దశలో భాగంగా నిత్యం ప్రజల్లో ఎక్కువగా చలామణి అయ్యే చిన్న నోట్లను ప్లాస్టిక్ రూపంలో తీసుకురావాలని భావిస్తున్నారు. రూ. 10, రూ. 20, రూ. 50 నోట్లను ప్రయోగాత్మకంగా ప్లాస్టిక్ (పాలిమర్) నోట్లుగా మార్చే అవకాశం ఉంది.ఈ ప్రయోగం విజయవంతమై, ప్రజల నుంచి సానుకూల స్పందన వస్తే.. ఆ తర్వాత విడతల వారీగా రూ. 200, రూ. 500 వంటి పెద్ద నోట్లలోనూ ప్లాస్టిక్ కరెన్సీని ప్రవేశపెట్టేందుకు వీలుంటుందని అధికారులు భావిస్తున్నారు.

# మీడియా అక్రిడిటేషన్ బస్సు పాస్‌ల గడువు జూన్ 16 వరకు పొడిగింపు


GOVERNMENT OF TELANGANA
INFORMATION AND PUBLIC RELATIONS DEPARTMENT::
HYDERABAD

From,
The Spl. Commissioner,
Information & Public Relations Dept.,
A.C. Guards, Hyderabad.

To,
The Managing Director,
TGSRTC,
Hyderabad.

Letter No. 003491/MR/2024, date: 29.05.2026.

Sir,

Sub:- I&PR Dept., - Media Relations Section – Extension of the validity period of the existing State and District Journalists bus passes upto 16.06.2026 – Reg.
Ref:- This Office Letter No. 003491/MR/2024, dated: 30.04.2026.

***

I am to inform that with reference to the letter cited above the validity period of all the existing State and District Journalists bus passes were extended for a period of (1) month i.e., 31.05.2026. The validity period of the existing accreditation cards are now extended upto 16.06.2026.

Therefore, I request you to extend the validity period of all the existing State and District Journalists bus passes upto 16.06.2026 without insisting for validity period on accreditation cards.

Yours Faithfully
Sd/- G. Mukunda Reddy
Spl. Commissioner

Copy to
The Chairman, Media Academy of Telangana State.
The Regional Joint Director, Multi Zone-I & Multi Zone-II.
All the DPRO's in the State for information and necessary action.

//f.b.o//

Addl. Director (FAC)




**హన్మకొండ, 30 మే 2026(జై భీమ్ న్యూస్)**

మీడియా అక్రిడిటేషన్ బస్సు పాస్‌ల రీన్యువల్ గడువును రాష్ట్ర ప్రభుత్వం పొడిగించింది. ఈ నెల 31తో ముగియనున్న బస్సు పాస్‌ల గడువును జర్నలిస్టుల సౌకర్యార్థం 2026 జూన్ 16వ తేదీ వరకు పొడిగిస్తూ రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో హనుమకొండ జిల్లాకు చెందిన మీడియా ప్రతినిధులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు. గడువు ముగిసిన తమ మీడియా అక్రిడిటేషన్ బస్సు పాస్‌లను సంబంధిత ఆర్టీసీ బస్ స్టాండ్‌లోని బస్ పాస్ కౌంటర్ వద్ద సమర్పించి, నూతన బస్సు పాస్‌లను పొందవచ్చని తెలిపారు. జర్నలిస్టులు చివరి నిమిషం వరకు వేచి ఉండకుండా, నిర్ణీత గడువులోపు తమ బస్సు పాస్‌లను రీన్యువల్ చేసుకోవాలని సంబంధిత అధికారులు విజ్ఞప్తి చేశారు.

## మంగపేటలో తెలంగాణ ఉద్యమకారుల సమావేశం

**టిడిపి మహానాడులో బక్కాని నరసింహులు చేసిన వాక్యాలను ఖండిస్తూ**
**మండల అధ్యక్షులు గాదె శ్రీనివాసచారి ఆధ్వర్యంలో**

**మంగపేట మే 30: జై భీమ్ న్యూస్**



శనివారం మంగపేట మండల కేంద్రంలో టియుప్ మండల అధ్యక్షులు గాదె శ్రీనివాసాచారి ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడమైనది ఈ సమావేశాన్ని ఉద్దేశించి శ్రీనివాసచారి మాట్లాడుతూ ఒక్కని నరసింహులు టిడిపి పోలీస్ బ్యూరో సభ్యుడు మొన్న ఆంధ్రాలో టిడిపి మహానాడు సందర్భంగా అనుచిత వాక్యాలను తీవ్రంగా ఖండిస్తూ బలవంతంగా ఉమ్మడి ఏపీ ఏర్పడినప్పటి నుండి ప్రత్యేక తెలంగాణ ఉద్యమం చేస్తే నక్క వినయాలు నయవంచన తో మోసం చేస్తే, ఎన్నో పోరాటాల తర్వాత కేసీఆర్ నాయకత్వంతో ఏర్పడిన తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున సంగ్రామించిన పరిస్థితులలో తెలంగాణ ఏర్పాటు అయితే,12 సంవత్సరంల తర్వాత కూడా విషం చిమ్మడం అనైతికం ఇదే విధంగా సమస్యను పొడిగిస్తే మళ్లీ తెలంగాణ రాష్ట్రంను కాపాడుకోవడానికి ఉద్యమకారులు తీవ్ర స్థాయిలో ప్రతిఘటించడానికి సిద్ధంగా ఉన్నాము. తెలంగాణ రాష్ట్రముపై ఎలాంటి అవాకులు చవాకులు మాట్లాడి ద్రోహం చేయడానికి ఎవరు తలపెట్టిన తీవ్రప్రతిగట ణలు ఏర్పడగలవని, పత్రికా ముఖంగా తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కుంట ఏడుకొండలు,సీనియర్ నాయకుడు పప్పు వెంకటరెడ్డి, చిలకమర్రి రాజేందర్,ములుగు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కోరం సంతోష్, చీకుర్తి సుధాకర్,గూడా వాసుదేవ మూర్తి గుడిసేవ నాగేశ్వరరావు,మల్లీ కంటి శంకర్,యాదండ్ల రాజయ్య యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలి

**ఫీజుల దోపిడీపై ఉక్కుపాదం మోపాలి: ఏఐఎఫ్‌డీఎస్**

**హైద్రాబాద్, 30 మే 2026(జై భీమ్ న్యూస్)**




ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌలిక వసతులను తక్షణమే కల్పించి, ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టేందుకు ఫీజు నియంత్రణ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని ఆఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (ఏఐఎఫ్‌డీఎస్) రాష్ట్ర ప్రధాన కార్య దర్శి గడ్డం నాగార్జున డిమాండ్ చేశారు. శనివారం బాగ్‌లింగంపల్లిలోని ఓంకార్ భవన్‌లో ఏఐఎఫ్‌డీఎస్ తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి.భరత్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గడ్డం నాగార్జున మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా వ్యవస్థ నిర్లక్ష్యానికి గురవు తోందని ఆరోపించారు. జూన్ 12 నుంచి కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం కానున్నప్పటికీ ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పేరుతో ప్రభుత్వ పాఠశాలలను మూసివేసే ప్రయత్నాలు జరుగుతున్నా యని ఆరోపించిన ఆయన, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయులు, నాన్-టీచింగ్ సిబ్బంది, ఎంఈఓ, డీఈఓ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీ విపరీతంగా పెరిగిందని, ఫీజుల నియంత్రణపై ప్రభుత్వం చేసిన హామీలు అమలు కావడం లేదన్నారు. అడ్మిషన్, పుస్తకాలు, ల్యాబ్, లైబ్రరీ, ఫౌండేషన్ కోర్సులు తదితర పేర్లతో లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులను ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు. జిల్లా ఫీజు నియంత్రణ కమిటీ (డీఎఫ్‌ఆర్‌సీ) నిబంధనలను ప్రైవేట్ విద్యాసంస్థలు పాటించడం లేదని, ప్రతి ఏడాది ఇష్టాను సారంగా ఫీజులు పెంచుతున్నప్పటికీ విద్యాశాఖ అధికా రులు చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. విద్య హక్కు చట్టం ప్రకారం ఆర్థికంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులకు 25 శాతం సీట్లు కేటాయించాల్సి ఉన్నా అమలు కావడం లేదన్నారు. ఫైర్ సేఫ్టీ సర్టిఫికెట్లు లేకుండా, తగిన అనుమతులు లేకుండానే అనేక విద్యాసంస్థలు, హాస్టళ్లు నిర్వహిస్తున్నాయని ఆరోపించిన ఆయన, నిబంధనలు ఉల్లంఘిస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల గుర్తింపును రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్‌డీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పల్లె మురళి, రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి, రాష్ట్ర సహాయ కార్యదర్శి మాలోతు జబ్బర్ నాయక్, రాష్ట్ర కోశాధికారి పోతిగంటి కాశి, రాష్ట్ర కమిటీ సభ్యులు అరుణ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా సవరణపై కాంగ్రెస్ ప్రత్యేక నిఘా

**ఏఐసీసీ, టీపీసీసీ సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఇనగాల వెంకట్రామ్ రెడ్డి**

**హైద్రాబాద్, 30 మే 2026(జై భీమ్ న్యూస్)**




ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో అక్రమాలు జరుగుతున్నాయనే అనుమానాల నేపథ్యంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక దృష్టి సారించింది. ఈ మేరకు హైదరాబాద్‌లోని ఇందిరా భవన్‌లో ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు), సోషల్ సెక్యూరిటీ అసిస్టెంట్లు (ఎస్ఎస్ఏలు)తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హనుమకొండ డీసీసీ అధ్యక్షుడు, వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి హాజరయ్యారు. ప్రతి మూడు పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా నిర్వహించిన ఈ సమీక్షలో ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, ఎస్ఎస్ఏ కోఆర్డినేటర్లు, రాష్ట్ర స్థాయి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, ఓటర్ల జాబితా సవరణ అంశాన్ని కాంగ్రెస్ పార్టీ అత్యంత కీలకంగా పరిగణిస్తోందన్నారు. దేశవ్యాప్తంగా సెక్యులర్ ఓటర్లను లక్ష్యంగా చేసుకుని ఓట్ల తొలగింపు ప్రక్రియ జరుగుతోందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు. కొన్ని రాష్ట్రాల్లో భారీ సంఖ్యలో ఓట్లను తొలగించి, తక్కువ సంఖ్యలో కొత్త ఓటర్లను మాత్రమే చేర్చిన పరిస్థితులు కనిపిస్తున్నాయని ఆయన ఆరోపించారు. పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో బీజేపీ విజయానికి ఓటర్ల తొలగింపు ప్రక్రియ కూడా ఒక కారణమని విమర్శించారు. బీజేపీ తదుపరి లక్ష్యంగా పంజాబ్, తెలంగాణ రాష్ట్రాలను ఎంచుకుందని ఆరోపించిన మహేష్ కుమార్ గౌడ్, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై తెలంగాణ కాంగ్రెస్ ప్రత్యేక నిఘా ఉంచుతుందని తెలిపారు. ప్రతి వారం మంత్రులు తమ నియోజకవర్గాల్లో పర్యటిస్తూ పార్టీ నిర్మాణం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ఓటర్ల జాబితా పరిశీలన వంటి అంశాలపై దృష్టి సారిస్తారని వెల్లడించారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బూత్ స్థాయి నుంచి పార్టీ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం, ఓటర్ల జాబితాలో అక్రమాలకు తావులేకుండా చర్యలు చేపట్టడం లక్ష్యంగా ఈ సమీక్ష సమావేశాలను నిర్వహిస్తున్నట్లు నాయకులు తెలిపారు.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గో టు విలేజ్ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

**మడి పెల్లి శ్యాంబాబు మాదిగ ఎమ్మార్పీఎస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇన్చార్జి ఎంఎస్ పీ ములుగు జిల్లా అధ్యక్షులు**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మే 30: జై భీమ్ న్యూస్**



పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈ రోజు కాటారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ అనుబంధ సంఘాల సబ్ డివిజన్ స్థాయి అత్యవసర సమావేశం వీ౹ూా జిల్లా కార్యదర్శి కేశరపు నరేష్ మాదిగ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించగా ఈ సమావేశ ముఖ్య అతిథులు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇన్చార్జి మడిపల్లి శాంబాబు మాదిగ హాజరై మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు పాల్గొన్నారు .ఈనెల 25 నుంచి జూలై 7 వరకు 40 రోజులు పాటు గ్రామాల్లో మాదిగ పల్లెల్లో మాదిగకు చదువు యొక్క ఆవశ్యకత చదువుకునే అవకాశాల వైపు మళ్ళించడం వీ౹ూా ఉద్యమంలోకి నూతన నాయకులు చదువుకున్న విద్యార్థులు తీసుకోవడం అదేవిధంగా 32వ వీ౹ూా ఆవిర్భవ దినోత్సవం జూలై 7న ఘనంగా ప్రతి పల్లెలో పండగ వాతావరణం కల్పించే విధంగా నిర్వహించాలని ప్రధానమైన అంశాలతో ప్రతి గ్రామంలో మాదిగ జాతిని చైతన్యం చేసి చదువుకునే అవకాశాల వైపు మళ్ళించాలని ఉద్యోగాల వైపు మళ్లించాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా సీనియర్ నాయకులు నోముల శ్రీనివాస్ మాదిగఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దోర్నాల రాజేందర్ మాదిగ మాదిగ యువసేన జిల్లా అధ్యక్షులు మంద తిరుపతి మాదిగ మంతన చిరంజీవి మాదిగ మహాదేవపూర్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ ఇందారపు సిద్దు మాదిగ మంతెన కరుణాకర్ మాదిగ సంతోష్ కాటారం మండల సీనియర్ నాయకులు చిట్యాల చంద్రయ్య చిట్యాల సమ్మయ్య నీలాల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘం (రి నెం 1033/77) ఆవిర్భావ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలను విజయవంతం చేయాలి

**రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ దిగొండ కాంతారావు**

**మంగపేట మే 30 జై భీమ్ న్యూస్**



తెలంగాన రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం ఆవిర్భవించి 50 సంవత్సరాలు పూర్తి చేసుకుందని దానిని పురస్కరించుకొని గ్రామాలలో కూడా అంబేద్కర్ యువజన సంఘం ఆవిర్భావ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలన్నారు సెప్టెంబర్ 21 /1977 న సంఘం ఆవిర్భవించడం జరిగిందని , నాటి నుండి నేటి వరకు 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్నందున గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు గోల్డెన్ జూబ్లీ ఉత్సవాల వేడుకలను సంఘం వ్యవస్థాపకులు జె బి రాజు గారి రాష్ట్ర అద్యక్షులు సి హెచ్ ఐవిలయ్య గార్ల అద్వర్యములో ఘనంగా జరపాలని పిలుపునిచ్చారు. గ్రామాలలో కూడా అంబేద్కర్ యువజన సంఘాలను బలోపేతం చేయాలని చెప్పారు సెప్టెంబర్ 21న హైదరాబాదులో జరిగే ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు గ్రామ, మండల, జిల్లాల నుండి అధిక సంఖ్యలో కుల మతాలకు అతీతంగా బడుగు బలహీన వర్గాలైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కులాల వారు అంబేద్కర్ వాదులు మేధావులు శ్రేయోభిలాషులు వివిధ సంఘాల రాజకీయ పార్టీల నాయకులు అధిక సంఖ్యలో హాజరై గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. అలాగే గ్రామ, మండల, జిల్లాలో కూడ ఆవిర్భావ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ఆర్గ నైజింగ్ కార్యదర్శి దిగొండ కాంతారావు తెలిపారు.

## రాష్ట్ర ప్రభుత్వం చేతకానితనాన్ని కేంద్రంపై నెట్టే ప్రయత్నం చేస్తున్నారు: కిషన్ రెడ్డి

**రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్న కిషన్ రెడ్డి**
**రైతులు ఇబ్బంది పడుతుంటే.. మంత్రులు ఏసీ రూముల్లో గడుపుతున్నారని విమర్శ**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

మార్పు పేరుతో దొంగ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, తెలంగాణ రైతాంగం పట్ల నిర్లక్ష్యంగా, నిస్సిగ్గుగా వ్యవహరిస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దళారులు, రైస్ మిల్లర్ల చేతుల్లో చిక్కి రైతులు విలవిలలాడుతుంటే, మంత్రులు ఏసీ రూముల్లో గడుపుతున్నారని మండిపడ్డారు. ధాన్యం సేకరణలో రాష్ట్ర ప్రభుత్వ చేతకానితనాన్ని కేంద్రంపై నెట్టేయాలని చూస్తున్నారని కిషన్‌రెడ్డి విమర్శించారు. కేంద్రం ఎప్పుడూ తెలంగాణ నుంచి ఇతర రాష్ట్రాల కంటే ఎక్కువ ధాన్యాన్ని సేకరిస్తోందని స్పష్టం చేశారు. 52.24 లక్షల మెట్రిక్ టన్నుల ఒప్పందానికి గాను, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు 51 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సేకరించగలిగిందని గణాంకాలను వెల్లడించారు. ఇక్కడ పండే నాణ్యమైన సన్న బియ్యాన్ని ఎక్కువ ధరకు ఇతర రాష్ట్రాలకు అమ్ముకుంటూ, పేద ప్రజలకు మాత్రం ఇతర రాష్ట్రాల నుండి తెచ్చిన నాసిరకం బియ్యాన్ని పంపిణీ చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కేవలం కమీషన్లు, భూ దందాలపైనే శ్రద్ధ పెడుతూ, రైతుల ఉసురు పోసుకుంటున్నాయని కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

# రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడమే లక్ష్యం: అన్వేష్ రెడ్డి

**హన్మకొండ, 30 మే 2026(జై భీమ్ న్యూస్)**

రైతులకు నమ్మకమైన, అధిక దిగుబడినిచ్చే నాణ్యమైన విత్తనాలను అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా ఐడీఓసీ సమావేశ మందిరంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల విత్తన డీలర్లు, సహకార సంఘాల ప్రతినిధులు, ఏఆర్ఎస్కే కేంద్రాల ప్రతినిధులతో నిర్వహించిన విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో రైతులు కల్తీ విత్తనాల బారిన పడి నష్టపోతున్న నేపథ్యంలో నాణ్యమైన విత్తనాల వినియోగంపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. రైతుల ఆదాయం పెరగాలంటే వరి సాగుతో పాటు పెసర, కంది, మినుము, శనగ, వేరుశనగ, నువ్వులు వంటి ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని సూచించారు. తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ నేరుగా రైతులతో అనుసంధానమై వారి ద్వారానే విత్తన ఉత్పత్తి చేపడుతోందని, సేకరించిన విత్తనాలను కఠిన ప్రమాణాల మేరకు పరీక్షించి ధృవీకరించిన తర్వాతే రైతులకు అందజేస్తున్నామని తెలిపారు. దీంతో విత్తనాల నాణ్యతపై రైతులకు పూర్తి భరోసా ఉంటుందన్నారు. ప్రస్తుత వానాకాలం (ఖరీఫ్) సీజన్‌కు జిల్లాల్లో విత్తనాల కొరత లేదని స్పష్టం చేసిన ఆయన, సన్నరకాలైన బీపీటీ--5204, ఆర్ఎన్ఆర్--15048, కెఎన్ఎం--1638తో పాటు దొడ్డు రకాలైన కెఎన్ఎం--118, ఎమ్‌టియు--1010 విత్తనాలు సమృద్ధిగా నిల్వ ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం సూచించిన రకాల విత్తనాలనే డీలర్లు విక్రయించాలని ఆదేశించారు. పచ్చిరొట్ట విత్తనాలైన జీలుగ, జనుము విత్తనాలను కూడా రైతులకు సకాలంలో అందిస్తున్నామని పేర్కొన్నారు. సహకార సంఘాలు, ఏఆర్ఎస్కే కేంద్రాలు కేవలం రాయితీ విత్తనాలకే పరిమితం కాకుండా ఇతర పంటల విత్తనాల విక్రయంపైనా దృష్టి సారించాలని సూచించారు. ఈ వానాకాలం సీజన్‌లో హనుమకొండ, వరంగల్ జిల్లాల్లో సుమారు 2.68 లక్షల ఎకరాల్లో వరి సాగు జరిగే అవకాశం ఉందని, ఇందుకు 66 వేల క్వింటాళ్ల విత్తనాలు అవసరమవుతాయని తెలిపారు. అందులో కనీసం 30 వేల క్వింటాళ్ల నాణ్యమైన విత్తనాలను ప్రభుత్వ ఆధ్వర్యంలో సరఫరా చేసేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. రాబోయే నూతన విత్తన చట్టం ద్వారా రైతుల హక్కులతో పాటు విత్తన డీలర్ల ప్రయోజనాలను కూడా ప్రభుత్వం పరిరక్షిస్తుందని అన్వేష్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఇరు జిల్లాల వ్యవసాయ అధికారులు, ఏడీఏలు, ఎంఏఓలు, సహకార శాఖ అధికారులు, విత్తనాభివృద్ధి సంస్థ అధికారులు, విత్తన డీలర్లు, ఎఫ్‌పీఓ ప్రతినిధులు పాల్గొన్నారు.



# నీతి, నిజాయితీతో విధులు నిర్వర్తించాలి: డీజీపీ సి.వి. ఆనంద్





**హైద్రాబాద్/వరంగల్, 30 మే 2026(జై భీమ్ క్రైమ్ న్యూస్)**

ప్రతి పోలీస్ అధికారి నీతి, నిజాయితీతో విధులు నిర్వహిస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టాలని తెలంగాణ రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్ సూచించారు. తెలంగాణ రాష్ట్ర డీజీపీగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన రాష్ట్రంలోని పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ తన క్యాంపు కార్యాలయం నుంచి పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉన్నతాధికారులతో నిర్వహించిన ఈ సమావేశంలో శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజలకు మెరుగైన పోలీసింగ్ సేవలు అందించడం, అధికారుల పనితీరు, విధి నిర్వహణలో పాటించాల్సిన ప్రమాణాలపై డీజీపీ పలు కీలక సూచనలు చేశారు. పోలీస్ అధికారులు, సిబ్బంది ఉద్యోగ సమయాల్లో క్రమశిక్షణతో వ్యవహరించడంతో పాటు ప్రజల పట్ల బాధ్యతాయుతంగా ఉండాలని ఆయన ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో పారదర్శకత, నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. సమావేశంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్‌కు చెందిన డీసీపీలు, అదనపు డీసీపీలు, ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు తమ తమ కార్యాలయాల నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. డీజీపీ సూచనలను క్షేత్రస్థాయిలో అమలు చేస్తూ శాంతి భద్రతల పరిరక్షణకు మరింత కృషి చేయాలని అధికారులు నిర్ణయించారు.

# పవన్ కళ్యాణ్‌పై కుట్రలు చేస్తే సహించం: జనసేన ఇంచార్జ్ గాదె పృథ్వీ



**స్టేషన్ ఘన్‌పూర్, 30 మే 2026(జై భీమ్ న్యూస్)**

జనసేన పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌పై తెలంగాణవాదుల ముసుగులో కొందరు వ్యక్తులు కుట్ర చేస్తున్నారని జనసేన పార్టీ స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ ఇంచార్జ్ గాదె పృథ్వీ ఆరోపించారు. శనివారం డివిజన్ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పవన్ కళ్యాణ్ ఎప్పుడూ తెలంగాణకు వ్యతిరేకంగా వ్యవహరించలేదని, తెలంగాణ ప్రజల పట్ల, యువత పోరాట స్ఫూర్తి పట్ల ఆయనకు ప్రత్యేక గౌరవం ఉందని తెలిపారు. పలు జనసేన సభల్లో తెలంగాణ ఉద్యమం, యువత త్యాగాలను ఆయన ప్రశంసించారని గుర్తు చేశారు. గత కొన్ని రోజులుగా కొందరు వ్యక్తులు అనుచిత వ్యాఖ్యలు, అసత్య ప్రచారాలతో పవన్ కళ్యాణ్ వ్యక్తిత్వాన్ని దెబ్బతీయడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. దేశ ప్రధాని ప్రశంసలు పొందిన నాయకుడిని తెలంగాణ వ్యతిరేకిగా చిత్రీకరించేందుకు కొందరు సంఘ విద్రోహ శక్తులు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. కొన్ని యూట్యూబ్ ఛానళ్లు జర్నలిస్టుల ముసుగులో జనసేన పార్టీని లక్ష్యంగా చేసుకుని తప్పుడు ప్రచారం చేస్తున్నాయని పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్‌ను విమర్శించే వారు ముందుగా ఆయన తెలంగాణకు చేసిన సేవలను గుర్తు చేసుకోవాలని సూచించారు. తెలంగాణలో విపత్తుల సమయంలో కోట్ల రూపాయల విరాళాలు అందించడమే కాకుండా, కొండగట్టు అభివృద్ధికి రూ.39 కోట్ల నిధులు కేటాయించిన విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణకు చెందిన కిన్నెర కళాకారుడు మొగులయ్యకు పద్మశ్రీ పురస్కారం రావడంలో పవన్ కళ్యాణ్ చేసిన కృషిని కూడా ప్రస్తావించారు. యురేనియం తవ్వకాల వ్యతిరేకంగా అన్ని రాజకీయ పార్టీలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించిన విషయాన్ని మర్చిపోవద్దన్నారు. పవన్ కళ్యాణ్‌పై చేసిన వ్యాఖ్యలకు సంబంధించి కొందరు వ్యక్తులు బహిరంగ క్షమాపణ చెప్పాలని గాదె పృథ్వీ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు అమాంచ సునీల్, మెడిద ప్రశాంత్, రాజోజు రాజశేఖర్, అక్కెనపల్లి సాయి రాజేష్, సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 1 నుంచి మెట్రో డీలక్స్, ఏసీ బస్సుల్లో పాత చార్జీలు అమలు

### సమ్మర్ డిస్కౌంట్ ఆఫర్ ముగిసినట్లు టీజీఎస్ ఆర్టీసీ ప్రకటన



**హైద్రాబాద్, 30 మే 2026(జై భీమ్ న్యూస్)**

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రయాణికుల కోసం అమలు చేసిన ప్రత్యేక సమ్మర్ డిస్కౌంట్ ఆఫర్ గడువు ముగియడంతో జూన్ 1 నుంచి మెట్రో డీలక్స్, ఈ–మెట్రో ఏసీ బస్సుల్లో పాత చార్జీలను పునరుద్ధరిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ ఆర్టీసీ) ప్రకటించింది. మార్చి, ఏప్రిల్, మే నెలల్లో వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రయాణికులకు రాయితీ చార్జీలను అందించినట్లు ఆర్టీసీ తెలిపింది. మూడు నెలల పాటు కొనసాగిన ఈ ప్రత్యేక ఆఫర్ మే 31తో ముగియనుండటంతో, జూన్ 1 నుంచి రాయితీ అమలుకు ముందు ఉన్న టికెట్ ధరలే వర్తిస్తాయని స్పష్టం చేసింది. అయితే బస్సు ఛార్జీలను కొత్తగా పెంచినట్లు వస్తున్న ప్రచారంలో ఎలాంటి నిజం లేదని ఆర్టీసీ యాజమాన్యం వెల్లడించింది. కేవలం వేసవి కాలం కోసం ప్రత్యేకంగా అందించిన డిస్కౌంట్ మాత్రమే ముగిసిందని, గతంలో అమలులో ఉన్న సాధారణ చార్జీలనే తిరిగి అమలు చేస్తున్నట్లు పేర్కొంది. తీవ్రమైన ఎండల నేపథ్యంలో సామాన్య ప్రయాణికులకు సౌకర్యవంతమైన ఏసీ ప్రయాణాన్ని అందుబాటు ధరల్లో అందించాలనే ఉద్దేశంతో టీజీఎస్ ఆర్టీసీ ఎండీ వై. నాగిరెడ్డి ఆదేశాల మేరకు ఈ సమ్మర్ ఆఫర్‌ను ప్రవేశపెట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ మూడు నెలల పాటు సమ్మర్ డిస్కౌంట్ ఆఫర్‌ను సద్వినియోగం చేసుకొని ఆర్టీసీ సేవలను ఆదరించిన ప్రయాణికులకు సంస్థ యాజమాన్యం కృతజ్ఞతలు తెలియజేసింది. ప్రయాణికులు ఛార్జీల పునరుద్ధరణ విషయాన్ని గమనించి సంస్థకు సహకరించాలని కోరింది.

# హనుమకొండలో పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ మెరుపు దాడి

### 11 మంది అరెస్ట్.. నగదు, సెల్‌ఫోన్లు, వాహనాల స్వాధీనం





**హన్మకొండ, 30 మే 2026(జై భీమ్ క్రైమ్ న్యూస్)**

హనుమకొండలోని హంటర్ రోడ్ ప్రాంతంలోని లోటస్ రెసిడెన్సీలో గుట్టుచప్పుడు కాకుండా నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు మెరుపు దాడి నిర్వహించి 11 మందిని అరెస్ట్ చేశారు. పక్కా సమాచారంతో ఏసీపీ మధుసూదన్ పర్యవేక్షణలో టాస్క్‌ఫోర్స్ బృందం ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి దాడులు నిర్వహించింది. ఈ సందర్భంగా పేకాట ఆడుతున్న 11 మంది జూదరులను అదుపులోకి తీసుకున్నారు. నిందితుల వద్ద నుంచి రూ.31,440 నగదు, 11 సెల్‌ఫోన్లు, 5 వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. లోటస్ రెసిడెన్సీలో అక్రమంగా సాగుతున్న జూద కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసిన టాస్క్‌ఫోర్స్ సిబ్బంది, పట్టుబడ్డ నిందితులను తదుపరి విచారణ నిమిత్తం సుబేదారి పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అక్రమ జూద కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని, ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# తెలంగాణ ఎడ్‌సెట్ 2026 ఫలితాలు విడుదల

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

తెలంగాణలో బీఈడీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన టీజీ ఎడ్‌సెట్–2026 ఫలితాలు విడుదలయ్యాయి. రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి, కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య ప్రతాప్ రెడ్డి ఈ ఫలితాలను వెల్లడించారు. ఈ పరీక్షలో మొత్తం 96.95 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు వారు తెలిపారు. ఈ ఏడాది ఎడ్‌సెట్‌కు మొత్తం 35,600 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, వారిలో 29,342 మంది పరీక్షకు హాజరయ్యారు. వీరిలో 28,446 మంది అర్హత సాధించినట్లు ప్రకటించారు. బానోత్ అజిత్ సాయి ప్రథమ ర్యాంకు సాధించి టాపర్‌గా నిలిచారు. ఎడ్‌సెట్ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులు రాష్ట్రంలోని వివిధ కళాశాలల్లో రెండేళ్ల బీఈడీ కోర్సులో చేరేందుకు అర్హులు.

# "కథ చెబుతా వింటారా" కథల పోటీకి ఆహ్వానం

**హన్మకొండ, 30 మే 2026(జై భీమ్ న్యూస్)**

చిన్నారుల్లో తెలుగు భాష పట్ల మక్కువ పెంపొందించడంతో పాటు, అమ్మభాష అయిన తెలుగును గౌరవించే భావనను పెంచేందుకు హనుమకొండకు చెందిన సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. "కథ చెబుతా వింటారా" పేరుతో కథలు చెప్పే పోటీని జూన్ నెలలో నిర్వహించనున్నట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ మంజుల సాగంటి ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు భాష మరింత వికసించేందుకు, చిన్నారుల్లో భాషాపట్ల పట్టు, పదాల కూర్పు, వాక్య నిర్మాణం, సమయస్ఫూర్తి, భాషా సరళత, విలువలు, పదధారాళత, చక్కని వ్యాఖ్యాన నైపుణ్యాలను పెంపొందించే లక్ష్యంతో ఈ పోటీని నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. పోటీలో పాల్గొనదలచిన చిన్నారులు ఇంట్లోనే రెండు నిమిషాల నిడివి గల నీతి, విలువలు కలిగిన కథను చెప్పి వీడియో తీసి వాట్సాప్ ద్వారా పంపించాలని సూచించారు. అందిన వీడియోలలో ఎంపికైన చిన్నారులకు న్యాయనిర్ణేతల సమక్షంలో ప్రత్యక్ష పోటీ నిర్వహించబడుతుందని తెలిపారు. పోటీని 1–3 తరగతులు, 4–6 తరగతులు, 7–10 తరగతులు అనే మూడు విభాగాలుగా నిర్వహించనున్నారు. తుది పోటీలో పాల్గొనే వారు మూడు నిమిషాల వ్యవధిలో కథను వినిపించాల్సి ఉంటుంది. కథలు నీతి, విలువలు, మంచి ఆలోచనలను పెంపొందించే విధంగా ఉండాలని నిర్వాహకులు సూచించారు. పోటీలో పాల్గొనే ప్రతి ఒక్కరికీ ప్రశంసాపత్రం అందజేయడంతో పాటు విజేతలకు ఆకర్షణీయమైన బహుమతులు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. కథకు సంబంధించిన వ్రాతప్రతితో పాటు చిన్నారి ఫోటోను కూడా సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఎంపికైన చిన్నారుల కథలను పుస్తక రూపంలో ప్రచురించే ప్రత్యేక కార్యక్రమాన్ని కూడా చేపట్టనున్నట్లు వెల్లడించారు. పోటీలో పాల్గొనదలచిన చిన్నారులు తమ పేరు, వివరాలను 8143643337 నంబర్‌కు పంపించి నమోదు




చేసుకోవాలని డాక్టర్ మంజుల సాగంటి కోరారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# పిల్లల సమస్యల పరిష్కారానికి సమిష్టిగా కృషి చేయాలి

ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా బాలల పార్లమెంట్ నిర్వహణ





**హన్మకొండ, 30 మే 2026(జై భీమ్ న్యూస్)**

పిల్లల సమస్యల పరిష్కారానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ సమిష్టి కృషి చేయాలని అధికారులు పేర్కొన్నారు. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా శుక్రవారం హనుమకొండ ఐడీఓసీ సముదాయంలో స్నేహ బాలికల పార్లమెంట్ కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని 12 మండలాల నుంచి స్నేహ బాలికలు, ఉత్తమ ఉల్లాస్ అభ్యాసకురాళ్లు, ఉల్లాస్ స్వచ్ఛంద కార్యకర్తలు, మహిళా సంఘాల అధ్యక్షులు, సంబంధిత శాఖల సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బాలల పార్లమెంట్‌లో స్నేహ సంఘాల పనితీరు, బాలల భద్రత, పాఠశాలలు మరియు గ్రామాల్లో రక్షణ చర్యలు, విద్య, పారిశుధ్యం, ఆరోగ్యం, రవాణా, సాధికారత తదితర అంశాలపై బాలికలు చర్చించి తమ అభిప్రాయాలు, సూచనలు వెల్లడించారు. గ్రామాలు, పాఠశాలలు, సమాజంలో తాము ఎదుర్కొంటున్న సమస్యలను వివరించి వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై ప్రతిపాదనలు చేశారు. బాలల హక్కుల పరిరక్షణ, నాణ్యమైన విద్య, సురక్షిత వాతావరణం కల్పించడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని బాలికలు కోరారు. బాలల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వ శాఖలు మరింత చొరవ చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు బాలికలు ప్రస్తావించిన అంశాలను శ్రద్ధగా విని, వారి సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. సమాజ అభివృద్ధిలో బాలల భాగస్వామ్యం కీలకమని పేర్కొంటూ బాలికలను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, జిల్లా మహిళా, శిశు సంక్షేమ అధికారి, జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారి, వయోజన విద్య ఉప సంచాలకులు, పోలీసు శాఖ అధికారులు, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ వేడుకలకు జిల్లా వారీగా మంత్రులు, ప్రముఖుల నియామకం




**హైద్రాబాద్, 30 మే 2026(జై భీమ్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని జూన్ 2న రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ జీఓ ఆర్‌టీ నెం.762ను జారీ చేస్తూ జిల్లాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించేందుకు మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, విప్‌లు, శాసనసభ, శాసన మండలి ప్రముఖులను నియమించింది. రాష్ట్ర స్థాయి కార్యక్రమం హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరగనుండగా ముఖ్యమంత్రి ఉదయం 8.30 గంటలకు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు. జిల్లాల్లో ఉదయం 8 గంటలకు పతాకావిష్కరణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. కార్యక్రమాలకు ముందు తెలంగాణ అమరవీరుల స్మారక స్థూపాల వద్ద నివాళులర్పించి అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు. హనుమకొండ జిల్లాలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వరంగల్ జిల్లాలో మంత్రి కొండా సురేఖ, ములుగు జిల్లాలో మంత్రి సీతక్క, భద్రాద్రి కొత్తగూడెంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం జిల్లాలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, నల్గొండలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రంగారెడ్డి జిల్లాలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, సంగారెడ్డి జిల్లాలో మంత్రి దామోదర రాజనర్సింహ, సిద్ధిపేటలో మంత్రి పొన్నం ప్రభాకర్, సూర్యాపేటలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు. అదే విధంగా ఆదిలాబాద్‌లో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, జగిత్యాలలో మంత్రి మహమ్మద్ అజారుద్దీన్, జయశంకర్ భూపాలపల్లిలో ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి, జనగామలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, మహబూబాబాద్‌లో ప్రభుత్వ విప్ జె. రాంచందర్ నాయక్, పెద్దపల్లిలో ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు, రాజన్న సిరిసిల్లలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, నిర్మల్‌లో ప్రభుత్వ విప్ వేముల వీరేశం పాల్గొననున్నారు. వికారాబాద్ జిల్లాలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, యాదాద్రి భువనగిరిలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, కుమురంభీం ఆసిఫాబాద్‌లో శాసన మండలి ఉపాధ్యక్షుడు బండా ప్రకాశ్, వనపర్తిలో శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి హాజరుకానున్నారు. తెలంగాణ తల్లి విగ్రహాలకు ప్రత్యేక అలంకరణలు, విద్యుద్దీపాలంకరణలు చేపట్టాలని జిల్లా కలెక్టర్లకు ప్రభుత్వం ఆదేశించింది. స్థానిక ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మేయర్లు, జడ్పీ చైర్మన్లు, ప్రజాప్రతినిధులు, జిల్లా స్థాయి అధికారులు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఫ్లాగ్ కోడ్-2002 నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, ప్లాస్టిక్ జెండాల వినియోగాన్ని నివారించాలని ప్రభుత్వం సూచించింది.

# విద్యార్థులపై పెట్టుబడి.. తెలంగాణ భవిష్యత్తుపై పెట్టుబడే: మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్







**హైద్రాబాద్, 30 మే 2026(జై భీమ్ న్యూస్)**

విద్యార్థుల విద్యాభివృద్ధికి చేసే పెట్టుబడి భవిష్యత్ తెలంగాణ అభివృద్ధికి పునాదిగా నిలుస్తుందని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, బడుగు బలహీన వర్గాల విద్యకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. శనివారం హైదరాబాద్‌లోని బాబు జగ్జీవన్‌రామ్ భవన్‌లో నిర్వహించిన అకాడమిక్ సక్సెస్ మీట్-2026, జనజాతీయ గరిమ ఉత్సవ్ -- బిర్సా లివ్స్ ఇన్ న్యూ భారత్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం గిరిజన విద్యార్థుల ప్రతిభ, ఆత్మవిశ్వాసం, సాధికారతకు నిదర్శనంగా నిలుస్తోందన్నారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ మాట్లాడుతూ, తెలంగాణలో సామాజిక న్యాయం సాధనకు విద్యే ప్రధాన సాధనమని పేర్కొన్నారు. ఒక విద్యార్థి ఉన్నత విద్యను అభ్యసించి ఉద్యోగం సాధిస్తే ఒక కుటుంబమే కాదు, ఒక తరం అభివృద్ధి చెందుతుందని అన్నారు. వేలాది మంది విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకుంటే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని, అందుకే ప్రభుత్వం విద్యారంగంలో భారీ పెట్టుబడులు పెడుతోందని తెలిపారు. బడుగు, బలహీన వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్య అందించడం ద్వారా సామాజిక, ఆర్థిక అసమానతలను తగ్గించవచ్చని పేర్కొన్న ఆయన, విద్య ద్వారానే నిజమైన సామాజిక న్యాయం సాధ్యమవుతుందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని స్పష్టం చేశారు. తెలంగాణ గిరిజన గురుకులాలు నేడు దేశవ్యాప్తంగా ఆదర్శ విద్యాసంస్థలుగా నిలుస్తున్నాయని మంత్రి తెలిపారు. ప్రస్తుతం 82 వేల మందికి పైగా విద్యార్థులకు నాణ్యమైన ఉచిత నివాస విద్య అందిస్తున్న ఈ సంస్థలు కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా ఫలితాలు సాధిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ ఏడాది ఎస్‌ఎస్‌సీ ఫలితాల్లో 98.86 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, 56 విద్యాసంస్థలు వంద శాతం ఫలితాలు సాధించాయని వెల్లడించారు. ఇంటర్మీడియట్‌లో 86.53 శాతం ఉత్తీర్ణత నమోదైందన్నారు. గిరిజన విద్యార్థుల విద్యా ప్రగతికి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తోందని పేర్కొన్న మంత్రి, గురుకులాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి రూ.72.83 కోట్లు, ఆధునిక మాడ్యులర్ కిచెన్ల ఏర్పాటుకు రూ.25 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. అలాగే పోస్ట్ మ్యాట్రిక్ స్కాలర్‌షిప్‌ల కోసం రూ.565.32 కోట్ల నిధులు విడుదల చేసి వేలాది మంది విద్యార్థులకు ప్రయోజనం కల్పించినట్లు చెప్పారు. ధర్మపురి నియోజకవర్గంలో గిరిజన బాలికల కోసం ఆరో తరగతి నుంచి డిగ్రీ వరకు సమగ్ర విద్య అందించే సైనిక్ స్కూల్, డిగ్రీ కళాశాల ఏర్పాటు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు వెల్లడించారు. వాటికి త్వరలోనే ఆమోదం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థులు తమ నేపథ్యం ఏదైనా పెద్ద లక్ష్యాలు నిర్దేశించుకుని ఐఏఎస్, ఐపీఎస్, డాక్టర్లు, ఇంజినీర్లు, శాస్త్రవేత్తలుగా ఎదగాలని మంత్రి సూచించారు. విద్యార్థుల విజయాలు వారి కుటుంబాలకే కాకుండా రాష్ట్రాభివృద్ధికి, దేశ ప్రగతికి కూడా దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్‌ఎస్‌సీ, ఇంటర్, జేఈఈ, నీట్ తదితర పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మంత్రులు శాలువాలు, మెమెంటోలు, నగదు పురస్కారాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పంచాయతీరాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, ఎమ్మెల్యేలు నవీన్ యాదవ్, వెడ్మా బొజ్జు, టీజీటిడబ్ల్యూఆర్‌ఈఐఎస్ కార్యదర్శి సీతాలక్ష్మి, ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న కిశోర బాలికల మాక్ పార్లమెంట్





**ప్రజాస్వామ్య విలువల పెంపుకు దోహదం: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వరంగల్, 30 మే 2026(జై భీమ్ న్యూస్)**

ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న మహిళా శక్తి వారోత్సవాల్లో భాగంగా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఆధ్వర్యంలో శనివారం జీడబ్ల్యూఎంసీ కౌన్సిల్ హాల్‌లో నిర్వహించిన స్నేహ సంఘ కిశోర బాలికల మాక్ పార్లమెంట్ కార్యక్రమం విశేషంగా ఆకట్టుకుంది. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిథిగా హాజరైన ఈ కార్యక్రమంలో బాలికలు స్పీకర్, డిప్యూటీ స్పీకర్, ప్రధానమంత్రి, ప్రతిపక్ష నాయకులు, పాలకపక్ష సభ్యులు, రిపోర్టర్లు, తీర్మానాల కమిటీ సభ్యుల పాత్రలను సమర్థంగా పోషిస్తూ పార్లమెంట్ వ్యవహార శైలిని ప్రతిబింబించారు. మాక్ పార్లమెంట్‌లో విద్య, ఆరోగ్యం, భద్రత, ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు, రవాణా, మౌలిక వసతులు, కిశోర బాలికల్లో రక్తహీనత, స్నేహ సంఘాల అవసరం, బాలికల సాధికారత వంటి అంశాలపై చర్చలు, ప్రశ్నోత్తరాలు ఆసక్తికరంగా సాగాయి. పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలను నిర్భయంగా ప్రస్తావించడంతో పాటు వాటి పరిష్కారాలపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ, కిశోర బాలికల్లో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం, ప్రజాస్వామ్య విలువలపై అవగాహన పెంపొందించేందుకు మాక్ పార్లమెంట్ వంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. సమస్యలను గుర్తించడమే కాకుండా వాటి పరిష్కారాలపై సూచనలు చేయడం ద్వారా బాలికల ఆలోచనా సామర్థ్యం, నాయకత్వ నైపుణ్యాలు పెరుగుతాయని పేర్కొన్నారు. సమాజ అభివృద్ధికి, దేశ నిర్మాణానికి చైతన్యవంతమైన యువత అవసరమని, బాలికల సాధికారతకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. విద్యతో పాటు ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని బాలికలకు సూచించారు. స్నేహ కార్యక్రమాన్ని యూనిసెఫ్ సహకారంతో వరంగల్ జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించి ప్రస్తుతం రాష్ట్రంలోని 33 జిల్లాల్లో అమలు చేస్తున్నట్లు తెలిపారు. సేఫ్టీ, న్యూట్రిషన్, ఎడ్యుకేషన్, హెల్త్ అనే అంశాలను కేంద్రంగా చేసుకుని ఈ కార్యక్రమం కొనసాగుతోందన్నారు. మాక్ పార్లమెంట్‌లో ప్రతిపాదించిన తీర్మానాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు చర్యలు చేపడతామని కలెక్టర్ హామీ ఇవ్వడంతో బాలికలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా 'ఉల్లాస్--అమ్మకు అక్షరమాల' కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన వాలంటీర్లు, లెర్నర్లను సన్మానించారు. అనంతరం వైద్య శాఖ సహకారంతో కిశోర బాలికలు, మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అలాగే రాణి రుద్రమదేవి జిల్లా మహిళా సమాఖ్య ప్రత్యేక సాధారణ సమావేశం నిర్వహించి, మహిళలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి, జడ్పీ సీఈఓ రాంరెడ్డి, డీఎంహెచ్‌వో సాంబశివరావు, డీఈఓ రంగయ్యనాయుడు, డీడబ్ల్యూఓ రాజమణి, డీపీఎంలు, ఏపీఎంలు, సెర్ప్ సిబ్బంది, వివిధ గ్రామాల వీఓఏలు పాల్గొన్నారు.

# గాదె వెంకటరెడ్డి మృతిపై రేవంత్ సంతాపం

**వయోభారంతో కూడిన అనారోగ్య సమస్యలతో కన్నుమూసిన గాదె వెంకటరెడ్డి**

**రాజకీయాల్లో అత్యంత సౌమ్యుడు అని కితాబునిచ్చిన రేవంత్**

**రాజకీయాల్లో ఆయన లేని లోటు తీర్చలేనిదని వ్యాఖ్య?**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**


ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, సీనియర్ రాజకీయ నాయకుడు గాదె వెంకటరెడ్డి (85) మరణం పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. గత కొంతకాలంగా వయోభారంతో కూడిన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన, శుక్రవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో కన్నుమూశారు. ఆయన మృతి పట్ల రేవంత్ రెడ్డి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గాదె వెంకటరెడ్డి రాజకీయాల్లో అత్యంత సౌమ్యుడు, సహనశీలిగా పేరుగాంచారని, ఆయన హయాంలో ఎన్నో ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టారని రేవంత్ కొనియాడారు. ఉమ్మడి రాష్ట్ర శాసనసభకు ఐదుసార్లు ప్రాతినిథ్యం వహించిన ఆయన, మంత్రిగా వివిధ శాఖలను సమర్థవంతంగా నిర్వహించారని గుర్తుచేసుకున్నారు. రాజకీయాల్లో ఆయన లేని లోటు తీర్చలేనిదని సీఎం పేర్కొన్నారు. 1940 జులై 10న ప్రకాశం జిల్లా పావులూరులో జన్మించిన గాదె వెంకటరెడ్డి న్యాయశాస్త్రం అభ్యసించారు. ప్రజాసేవపై ఉన్న ఆసక్తితో కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయాల్లోకి ప్రవేశించారు. 1967లో పర్చూరు నియోజకవర్గం నుండి తన 27వ ఏటనే తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికై అసెంబ్లీలో అడుగుపెట్టారు. ఆ తర్వాత 1991 (ఉప ఎన్నిక), 1994లో పర్చూరు నుండి, అలాగే 2004, 2009లలో బాపట్ల నియోజకవర్గం నుండి శాసనసభ్యుడిగా విజయం సాధించారు. ఉమ్మడి ఏపీలో అగ్ర నేతలైన నేదురుమల్లి జనార్ధనరెడ్డి, కోట్ల విజయభాస్కరరెడ్డి, వైఎస్ రాజశేఖరరెడ్డి, కొణిజేటి రోశయ్యల మంత్రివర్గాల్లో దేవాదాయ శాఖతో పాటు పలు కీలక శాఖల మంత్రిగా ఆయన సమర్థవంతంగా సేవలందించారు. కాంగ్రెస్ తర్వాత ఆయన తెలుగుదేశం పార్టీ, వైసీపీలలో కూడా కొనసాగారు. ఒక విలువలతో కూడిన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానాన్ని ముగించి నిష్క్రమించిన గాదె వెంకటరెడ్డి మృతి పట్ల రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు రాజకీయ, సామాజిక రంగాల ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.



# రాష్ట్ర వ్యాప్తంగా భారీగా మున్సిపల్ కమిషనర్ల బదిలీలు

హైద్రాబాద్, 29 మే 2026(జై భీమ్ న్యూస్)

రాష్ట్రంలో మున్సిపల్ పరిపాలనలో భారీ ఎత్తున మార్పులు చేపడుతూ ప్రభుత్వం 90 మందికి పైగా మున్సిపల్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లు, అదనపు కమిషనర్లు, మేనేజర్లకు బదిలీలు, పోస్టింగ్‌లు కల్పించింది. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ జారీ చేసిన జీఓ ఆర్.టి. నెం.574 ప్రకారం ఈ బదిలీలు తక్షణమే అమల్లోకి రానున్నాయి. బదిలీల్లో భాగంగా వడ్డేపల్లి మున్సిపల్ కమిషనర్ ఎస్. రాజయ్యను మక్తల్‌కు, ఆస్వారావుపేట కమిషనర్ బానోత్ నాగరాజును డోర్నకల్‌కు, కల్లూరు కమిషనర్ రాజశేఖర్ చిమ్ములను జనగామకు, దుబ్బాక కమిషనర్ కె. రమేష్ కుమార్ను తూప్రాన్‌కు బదిలీ చేశారు. వేములవాడ కమిషనర్ జి. అన్వేష్ను మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా, మంచిర్యాల కమిషనర్ జి. రాజును అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్‌గా నియమించారు. డోర్నకల్ కమిషనర్ బెల్లి నిరంజన్ను కల్లూరు మున్సిపాలిటీకి, అందోల్-జోగిపేట కమిషనర్ ఎ. రవీందర్ను రామాయంపేట మున్సిపాలిటీకి బదిలీ చేశారు. మహబూబాబాద్ మున్సిపల్ కమిషనర్ టి. రాజేశ్వర్ను మెప్మా హనుమకొండ ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా, హనుమకొండ మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఈ. జోనాను గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అదనపు కమిషనర్‌గా నియమించారు. గ్రేటర్ వరంగల్ అదనపు కమిషనర్ బి. చంద్రశేఖర్ ను నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అదనపు కమిషనర్‌గా, నిజామాబాద్ అదనపు కమిషనర్ పి. రవీందర్ సాగర్ను మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్‌కు బదిలీ చేశారు. మరిపెడ మున్సిపల్ కమిషనర్ ఆర్. విజయానంద్ను కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్‌గా, ఇల్లెందు కమిషనర్ సి. శ్రీకాంత్ను మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్‌కు, పార్కల్ కమిషనర్ ఎస్. అంజయ్యను ఆసిఫాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా నియమించారు. వనపర్తి కమిషనర్ ఎన్. వెంకటేశ్వర్లును జీహెచ్ఎంసీకి, పరిగి కమిషనర్ వెంకటయ్యను జీహెచ్ఎంసీకి, మోత్కూర్ కమిషనర్ కె. సతీష్ కుమార్ను హుజూర్‌నగర్ మున్సిపల్ కమిషనర్‌గా బదిలీ చేశారు. అలాగే మిర్యాలగూడ కమిషనర్ జి. శ్రీనివాస్ను సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కు, హుజూర్‌నగర్ కమిషనర్ బి. శ్రీనివాస్ను యాదగిరిగుట్టకు, ముదుచింతలపల్లి కమిషనర్ జె. పవన్ కుమార్ను భూత్‌పూర్‌కు బదిలీ చేశారు. మల్కాజిగిరి, జీహెచ్ఎంసీ, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్లలో డిప్యూటీ కమిషనర్లు, జాయింట్ కమిషనర్లు, అసిస్టెంట్ కమిషనర్ల స్థాయిలో కూడా విస్తృత మార్పులు చోటుచేసుకున్నాయి. పోస్టింగ్ కోసం ఎదురుచూస్తున్న పలువురు అధికారులకు కొత్త బాధ్యతలు అప్పగించగా, మరికొందరిని జీహెచ్ఎంసీ, సైబరాబాద్, మల్కాజిగిరి కార్పొరేషన్లకు కేటాయించారు. బదిలీల వల్ల స్థానచలనం చెందిన అధికారులు వెంటనే కొత్త స్థానాల్లో బాధ్యతలు స్వీకరించాలని ప్రభుత్వం ఆదేశించింది.




## బీఆర్ఎస్‌ను క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలి: చల్లా ధర్మారెడ్డి



వరంగల్, 30 మే 2026(జై భీమ్ న్యూస్)

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని, ఆ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పేర్కొన్నారు. అలాగే బీఆర్ఎస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం హన్మకొండలోని తన నివాసంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 15, 16, 17 డివిజన్ల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ సంస్థాగత బలోపేతం, సభ్యత్వ నమోదు కార్యక్రమం, కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు, నిరుద్యోగులు, మహిళలు, యువతకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రజా సమస్యలను పక్కనబెట్టి రాజకీయ కక్షసాధింపులతో కాలం గడుపుతోందని ఆరోపించారు. బీఆర్ఎస్ పాలనలో అమలైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని, పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత పటిష్టం చేయాలని నాయకులకు సూచించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఎస్ఐఆర్ కార్యక్రమంపై పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని, ప్రజల హక్కులకు భంగం కలిగించే చర్యలను బీఆర్ఎస్ సమర్థవంతంగా ఎదుర్కొంటుందని స్పష్టం చేశారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఉద్యమ స్ఫూర్తితో చేపట్టి ప్రతి ఇంటికి పార్టీని చేరువ చేయాలని పిలుపునిచ్చిన ఆయన, రేపటి నుంచి డివిజన్లు, గ్రామాల వారీగా సమావేశాలు నిర్వహిస్తూ పార్టీ పరిస్థితిపై సమీక్ష చేపట్టనున్నట్లు తెలిపారు. మొగిలిచెర్ల, గోపాల్‌రెడ్డి నగర్, రెడ్డిపాలెం గ్రామాల్లో ఆదివారం కార్యకర్తల సమావేశాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశాలను విజయవంతం చేయడానికి పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు పాల్గొన్నారు.

## హుజూరాబాద్ సమస్యలపై జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



హుజురాబాద్, 30 మే 2026(జై భీమ్ న్యూస్)

హుజురాబాద్ నియోజకవర్గంలో నెలకొన్న పలు ప్రజా సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని కోరుతూ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట పట్టణాలతో పాటు వీణవంక, ఇల్లంతకుంట, కమలాపూర్ మండలాల్లో తీవ్ర తాగునీటి సమస్య నెలకొన్న విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. వేసవి తీవ్రత కారణంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ప్రతి గ్రామం, కాలనీలో తాగునీటి సరఫరా నిరంతరాయంగా ఉండేలా అత్యవసర చర్యలు చేపట్టాలని కోరారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేసిన దళితబంధు పథకం రెండో విడతను త్వరితగతిన ప్రారంభించి అర్హులైన లబ్ధిదారులకు అందజేయాలని విజ్ఞప్తి చేశారు. పేద కుటుంబాల ఆర్థికాభివృద్ధికి ఈ పథకం ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి కీలకమైన వీణవంక మండల కేంద్రంలోని డబుల్ రోడ్డు, రాచపల్లి, పోతిరెడ్డిపల్లి, కోర్కల్, నాగంపేట రహదారుల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని కలెక్టర్‌ను కోరారు. రోడ్ల దుస్థితి కారణంగా ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రైతులు పండించిన మక్కజొన్న కొనుగోళ్లలో ఎదురవుతున్న సమస్యలను వెంటనే పరిష్కరించి, కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే 2బీహెచ్‌కే ఇళ్ల పంపిణీని పూర్తిగా పారదర్శకంగా నిర్వహించి నిజమైన అర్హులైన పేద కుటుంబాలకు అందజేయాలని, ఇందిరమ్మ ఇళ్ల పథకంలో కూడా రాజకీయాలకు అతీతంగా అర్హులను గుర్తించి ఎంపిక చేయాలని విజ్ఞప్తి చేశారు. హుజురాబాద్ పట్టణంతో పాటు నియోజకవర్గంలోని ఇతర ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలను కూడా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపి తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పరిపాలన కొనసాగాలని ఆయన ఆకాంక్షించారు.

## నాలుగు సార్లు రైతుబంధు ఎగ్గొట్టారు: కేటీఆర్

**ముషీరాబాద్ బీఆర్ఎస్ మెంబర్‌షిప్ డ్రైవ్‌లో పాల్గొన్న కేటీఆర్**
**గ్రామాల్లో జనాలు కాంగ్రెస్ ను దారుణంగా తిడుతున్నారని వ్యాఖ్య**
**కరెంటు కూడా సరిగా ఇవ్వడం లేదని విమర్శ**



హైదరాబాద్, జై భీమ్ న్యూస్

తెలంగాణలో అధికార, ప్రతిపక్షాల మధ్య రాజకీయ సెగలు మరింత రాజుకున్నాయి. ముషీరాబాద్ నియోజకవర్గంలో నిర్వహించిన బీఆర్ఎస్ మెంబర్‌షిప్ డ్రైవ్‌లో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొని, కాంగ్రెస్ ప్రభుత్వంపై తనదైన శైలిలో విమర్శల జడివాన కురిపించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ నేతలు మాట్లాడిన మాటలను గుర్తుచేస్తూ కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. "కాంగ్రెస్ వస్తే రైతుబంధు నిలిచిపోతుందని గతంలో కేసీఆర్ చెబితే.. 'మేమేమన్నా దీవానాగాళ్లమా.. మాకు ధిమాక్ లేదా' అని ఒకాయన మాట్లాడారు. మరి ఇవాళ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు దాటుతున్నా, ఇప్పటికే నాలుగుసార్లు రైతుబంధును ఎగ్గొట్టారు. మరి ఇప్పుడు నిన్ను దీవానాగాడు అంటే తప్పా? ధిమాక్ లేనోడు అంటే తప్పా?" అంటూ కేటీఆర్ ప్రశ్నించారు. ప్రస్తుతం గ్రామాల్లో ప్రజలు తాను తిట్టిన తిట్ల కంటే ఎక్కువగా కాంగ్రెస్ నేతలను తిడుతున్నారని, ఎక్కడైనా దొరికితే తన్నేలా ఉన్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో వడ్లు కొనడం లేదని, యూరియా ఇవ్వడం లేదని మండిపడ్డారు. రైతులు కష్టపడి పంట పండిద్దామంటే అటు రైతుబంధు వేయడం లేదని, ఇటు కరెంట్ కూడా సరిగ్గా ఇవ్వడం లేదని, గ్రామాల్లో రైతులు చెప్పలేని గోస పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో పొరపాటున కాంగ్రెస్ పార్టీకి ఓటేసిన జిల్లాల ప్రజలంతా ఇవాళ తిరుగుబాటు మూడ్‌లో ఉన్నారని కేటీఆర్ స్పష్టం చేశారు. మళ్లీ ఎన్నికలు ఎప్పుడు వస్తాయా.. ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎప్పుడెప్పుడు తరిమికొడదామా అని ప్రజలు ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు.

## చెరువు మధ్యలో కట్ట నిర్మించి.. రూ.5,500 కోట్ల భూకబ్జా కుట్రను భగ్నం చేసిన హైడ్రా

**హైదరాబాద్ శివారులోని ముష్కిన్ చెరువు కబ్జా యత్నం భగ్నం**
**చెరువు మధ్యలో నిర్మించిన అక్రమ కట్టను కూల్చివేసిన హైడ్రా**
**రెండు నెలల నోటీసు తర్వాత రంగంలోకి దిగిన అధికారులు**
**చెరువు సరిహద్దులకు కంచె వేసి పరిరక్షణ చర్యలు ప్రారంభం**

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

హైదరాబాద్ శివారు ప్రాంతంలో భారీ భూకబ్జా యత్నాన్ని హైడ్రా (హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ) అధికారులు భగ్నం చేశారు. రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం పరిధిలోని పుప్పాలగూడ, నార్సింగి సమీపంలో ఉన్న ముష్కిన్ చెరువును ఆక్రమించుకునేందుకు కొందరు చేసిన ప్రయత్నాలను అడ్డుకున్నారు. సుమారు రూ.5,500 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని కాపాడారు. వివరాల్లోకి వెళితే, కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ముష్కిన్ చెరువుపై కన్నేశారు. పేదలతో గుడిసెలు వేయించి, భూమిని ఆక్రమించుకునేందుకు ప్రయత్నించారు. గ్రామ రికార్డుల ప్రకారం 59.11 ఎకరాల విస్తీర్ణం ఉన్న ఈ చెరువు మధ్యలో ఏకంగా మట్టితో కట్ట నిర్మించి, 34 ఎకరాలకు పైగా భూమిని కబ్జా చేసేందుకు ప్లాన్ చేశారు. ఈ విషయంపై దృష్టి సారించిన హైడ్రా అధికారులు, ఆక్రమణదారులకు రెండు నెలల క్రితమే నోటీసులు జారీ చేశారు. అయినా వారు ఖాళీ చేయకపోవడంతో శనివారం చెరువు మధ్యలో నిర్మించిన అక్రమ కట్టను, గుడిసెలను పూర్తిగా తొలగించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చెరువు సరిహద్దుల వెంబడి ఫెన్సింగ్ ఏర్పాటు చేసే పనులను ప్రారంభించారు. నగరంలోని చెరువులు, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణలో భాగంగానే ఈ చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.

## బాల్క సుమన్‌పై పీడీ యాక్ట్ పెట్టాలి: ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్

**సింగరేణిపై బాల్క సుమన్ అనుచిత వ్యాఖ్యలు**
**బాల్క సుమన్ ను అరెస్ట్ చేసిన పోలీసులు**
**సుమన్‌కు రైలు పట్టాలు కోసే శాఖను కేసీఆర్ ఇచ్చారని వెంకట్ ఎద్దేవా**

హైదరాబాద్, జై భీమ్ న్యూస్



సింగరేణిపై అనుచిత వ్యాఖ్యల నేపథ్యంలో బీఆర్ఎస్ నేత బాల్క సుమన్‌ను పోలీసులు అరెస్ట్ చేయడం తెలంగాణ రాజకీయాల్లో దుమారం రేపింది. ఈ పరిణామంపై ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్ గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బాల్క సుమన్ అరెస్ట్ కావడానికి ఆయన చేసిన వ్యాఖ్యలే కారణమని, దీని వెనుక బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుట్ర దాగి ఉందని వెంకట్ ఆరోపించారు. "మీకు కోపం ఉంటే మాపై దాడి చేయండి, కానీ సామాన్య పేద ప్రజలు ప్రయాణించే రైళ్లపై మీకెందుకు అంత అక్కసు? మీకు ఓట్లేయలేదనే కక్షతోనే పేదలపై ఇలాంటి కుట్రలు చేస్తున్నారా?" అని ఆయన ప్రశ్నించారు. తాము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజాస్వామ్యబద్ధంగా నిరసనలు తెలిపినట్లు గుర్తుచేశారు. కేసీఆర్ ఒక్కొక్కరికి ఒక్కో వివాదాస్పద బాధ్యత అప్పగించారని.. సుమన్‌కు రైలు పట్టాలు కోసే శాఖ ఇచ్చారని వెంకట్ ఎద్దేవా చేశారు. తెలంగాణలో శాంతిభద్రతలకు విఘాతం కల్పించేందుకు బీఆర్ఎస్ యత్నిస్తోందని, సుమన్ లాంటి వ్యక్తులపై పీడీ యాక్ట్ పెట్టాలని డిమాండ్ చేశారు.

# మోటార్లకు మీటర్లు... బీఆర్ఎస్‌కు సవాల్ విసిరిన రేవంత్ రెడ్డి

**వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెడితే ఎన్నికల్లో పోటీ చేయబోమని సవాల్**
**మీటర్లు పెట్టకపోతే బీఆర్ఎస్ పోటీ నుంచి తప్పుకుంటుందా అని ప్రశ్న**
**హరీశ్ రావు ఏ పార్టీలో ఉంటారో ఆయనకే తెలియదని రేవంత్ విమర్శ**
**రైతులకు నాణ్యమైన విద్యుత్ కోసమే 'రైతు డిస్కం' అని స్పష్టత**
**వడ్లు కొనకపోతే బీజేపీ నేతల ఇళ్ల ముందు నిరసనలని హెచ్చరిక**


హైదరాబాద్, జై భీమ్ న్యూస్

తెలంగాణలో వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టేందుకే 'రైతు డిస్కం' ఏర్పాటు చేస్తున్నారంటూ ప్రతిపక్ష బీఆర్ఎస్ చేస్తున్న ఆరోపణలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. ఈ ఆరోపణలను ఖండిస్తూ, బీఆర్ఎస్‌కు సంచలన సవాల్ విసిరారు. తమ ప్రభుత్వం మోటార్లకు మీటర్లు బిగించినా, ఉచిత విద్యుత్ పథకాన్ని రద్దు చేసినా రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పోటీ చేయబోదని ఆయన స్పష్టం చేశారు. అదే సమయంలో, తాము మీటర్లు పెట్టకుండా ఉచిత విద్యుత్‌ను విజయవంతంగా కొనసాగిస్తే, బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల బరి నుంచి తప్పుకుంటుందా? అని నిలదీశారు. 'రైతు డిస్కం' ఏర్పాటు వెనుక ఉన్న అసలు ఉద్దేశాన్ని రేవంత్ రెడ్డి వివరించారు. రైతులకు 24 గంటల పాటు నాణ్యమైన, అంతరాయం లేని ఉచిత విద్యుత్ అందించడంతో పాటు, జవాబుదారీతనం పెంచడమే దీని లక్ష్యమని తెలిపారు. దేశంలోనే ఇలాంటి ఏర్పాటు చేయడం ఇదే తొలిసారని ఆయన పేర్కొన్నారు. బ్లాక్‌మెయిల్ చేయడం బీఆర్ఎస్ నేతలకు అలవాటుగా మారిందని, ఎలాంటి ప్రతిపాదన లేకుండానే పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేత హరీశ్ రావుపై రేవంత్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. హరీశ్ రావు ఎవరెవరితో మాట్లాడుతున్నారో తన దగ్గర పూర్తి సమాచారం ఉందని, వచ్చే ఎన్నికల నాటికి ఆయన ఏ పార్టీలో ఉంటారో ఆయనకే తెలియదని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్‌లోనే ఉంటానని కేసీఆర్‌పై ఒట్టేసి చెప్పాలని సవాల్ విసిరారు. రానున్న ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ కలిసే పోటీ చేస్తాయని జోస్యం చెప్పారు. ధాన్యం కొనుగోలు అంశాన్ని కూడా ప్రస్తావించిన సీఎం, మద్దతు ధర ప్రకటించిన కేంద్రమే వడ్లు కొనాలని, లేదంటే జూన్ 15 తర్వాత బీజేపీ నేతల ఇళ్ల ముందు వడ్ల కుప్పలు పోస్తామని హెచ్చరించారు. గత ప్రభుత్వ హయాంలోని విద్యుత్, కాళేశ్వరం అక్రమాలపై సీబీఐకి ఫిర్యాదు చేశామని, దీనిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించాలని డిమాండ్ చేశారు. తాను 2034 వరకు తెలంగాణ రాజకీయాల్లోనే ఉంటానని, 2029లో కూడా కాంగ్రెస్ పార్టీయే గెలుస్తుందని రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem


## టాక్ తో సంబంధం లేని వసూళ్లతో 'దృశ్యం 3'




మోహన్ లాల్.. మీనా ప్రధానమైన పాత్రలను పోషించిన 'దృశ్యం 3', ఈ నెల 21వ తేదీన థియేటర్లకు వచ్చింది. జీతూ జోసెఫ్ దర్శకత్వం వహించిన సినిమా ఇది. ఎప్పుడూ మలయాళంలో మోహన్ లాల్ చేయడం .. తెలుగు రీమేక్ వెంకటేశ్ చేస్తూ రావడం జరిగింది. కానీ ఈ సారి ఏమైందో తెలియదు గానీ, మోహన్ లాల్ సినిమానే అనువాదంతో తెలుగులో వదిలారు. కంటెంట్ కి ఉన్న క్రేజ్ కారణంగా, థియేటర్ల దగ్గర సందడి గట్టిగానే కనిపించింది.'దృశ్యం 3' సినిమాకి మిక్స్డ్ టాక్ వచ్చింది. దాంతో ఈ సినిమా వసూళ్ల పరంగా ఎంతవరకూ ముందుకు వెళుతుందనేది విషయంలో ఒక సందిగ్ధత నెలకొంది. ఈ నేపథ్యంలో ప్రపంచ వ్యాప్తంగా ఈ సినిమా తొలివారంలో 200 కోట్ల మార్క్ ను టచ్ చేసింది. అందుకు సంబంధించిన అధికారిక ప్రకటన కూడా చేస్తూ పోస్టర్ వదిలారు. ఈ సినిమా గురించి వ్యక్తమైన అభిప్రాయాలను చూస్తే, ఈ స్థాయి వసూళ్లు గొప్పగానే అనిపిస్తాయి. దృశ్యం .. దృశ్యం 2 సినిమాలలో స్క్రీన్ ప్లే పరంగా జీతూ జోసెఫ్ ఒక మేజిక్ చేశాడు. థియేటర్లో కూర్చున్న ప్రేక్షకులు ఆ ట్విస్టులను ఒక రేంజ్ లో ఎంజాయ్ చేశారు. కానీ అలాంటి ఒక మేజిక్ ఆయన ఈ సినిమాలో చేయలేకపోయారు. సెకండాఫ్ కోసం ఫస్టాఫ్ ను లాగుతూ వచ్చాడనే ఒక విమర్శ బలంగా వినిపిస్తూ వచ్చింది. అయినా గతంలోని రెండు సినిమాలకి గల క్రేజ్ కారణంగా, ఈ సినిమా పట్ల ఆడియన్స్ ఎక్కువ ఆసక్తిని కనబరుస్తూ వచ్చారు. అందుకే ఈ స్థాయి వసూళ్లు సాధ్యమయ్యాయని అంటున్నారు. జూన్ చివరి వారంలోగానీ .. జులై తొలివారంలోగాని ఈ సినిమా 'అమెజాన్ ప్రైమ్' కి రానుందనే టాక్ వినిపిస్తోంది.

## జూన్ 4న 'పెద్ది' రాక... రామ్ చరణ్ బాక్సాఫీస్ లెక్కలపై ఆసక్తికర చర్చ

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కెరీర్‌లో ఎన్నో హిట్లు, కొన్ని ఫ్లాపులు ఉన్నాయి. 'ఆర్‌ఆర్‌ఆర్' వంటి ఇండస్ట్రీ హిట్ తర్వాత ప్రపంచవ్యాప్త గుర్తింపు సాధించినప్పటికీ, ఆ తర్వాత వచ్చిన సోలో చిత్రం 'గేమ్ ఛేంజర్' బాక్సాఫీస్ వద్ద ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయింది. ఈ నేపథ్యంలో, ఇప్పుడు అందరి దృష్టి ఆయన తదుపరి చిత్రం 'పెద్ది'పైనే ఉంది. భారీ అంచనాల మధ్య రాబోతున్న ఈ సినిమా, చరణ్ గత చిత్రాల బాక్సాఫీస్ ఫలితాల నేపథ్యంలో ఆసక్తికరమైన చర్చకు దారితీస్తోంది.'ఆర్‌ఆర్‌ఆర్'తో సుమారు రూ.1350 కోట్ల గ్రాస్ వసూలు చేసి కెరీర్‌లోనే అతిపెద్ద విజయాన్ని అందుకున్న చరణ్, 'గేమ్ ఛేంజర్'తో మాత్రం నిరాశపరిచారు. దాదాపు రూ.350-500 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఆ చిత్రం ప్రపంచవ్యాప్తంగా కేవలం రూ.203 కోట్లు మాత్రమే రాబట్టింది. అంతకుముందు 'ఆచార్య' (రూ.78 కోట్లు), 'వినయ విధేయ రామ' (రూ.94 కోట్లు) వంటి చిత్రాలు కూడా వాణిజ్యపరంగా విఫలమయ్యాయి. అయితే 'రంగస్థలం' (రూ.216 కోట్లు), 'ధృవ' (రూ.95 కోట్లు) వంటి బ్లాక్‌బస్టర్లు ఆయన ఖాతాలో ఉన్నాయి. ఈ మిశ్రమ ఫలితాల మధ్య 'పెద్ది' రాక చరణ్ కెరీర్‌కు ఎంతో కీలకంగా మారింది.బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'పెద్ది' ఒక గ్రామీణ క్రీడా నేపథ్యం ఉన్న యాక్షన్ డ్రామా. ఈ చిత్రంలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, శివ రాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందు శర్మ కీలక పాత్రలు పోషిస్తున్నారు. సుమారు రూ.350 కోట్ల భారీ బడ్జెట్‌తో నిర్మించిన ఈ సినిమా, జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. ఇప్పటికే సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ముఖ్యంగా ఓవర్సీస్ మార్కెట్‌లో అడ్వాన్స్ బుకింగ్స్ జోరుగా సాగుతున్నాయి. ఉత్తర అమెరికాలో దాదాపు 19,000 టిక్కెట్లు అమ్ముడై, అడ్వాన్స్ సేల్స్ ద్వారా 533,000 డాలర్లకు పైగా వసూళ్లు సాధించింది. ఇది 'గేమ్ ఛేంజర్' ప్రీమియర్ల కోసం సాధించిన మొత్తం ప్రీ-సేల్స్‌లో 77 శాతం కావడం విశేషం.ఇటీవల తెలుగు చిత్ర పరిశ్రమలో నిర్మాతలు, ఎగ్జిబిటర్ల మధ్య తలెత్తిన రెవెన్యూ షేరింగ్ వివాదాలను పరిష్కరించడంలో మెగాస్టార్ చిరంజీవి కీలక పాత్ర పోషించారు. ఆయన చొరవతో కొత్త పర్సంటేజ్ ఆధారిత మోడల్‌కు అందరూ అంగీకరించడంతో 'పెద్ది'కి లైన్ క్లియర్ అయింది. ఈ చిత్రానికి ఏ.ఆర్. రెహమాన్ సంగీతం అందించడం, క్రీడాకారుడి పాత్ర కోసం రామ్ చరణ్ మేకోవర్ సినిమాపై ఆసక్తిని మరింత పెంచుతున్నాయి. 'గేమ్ ఛేంజర్' నిరాశ తర్వాత వస్తున్న ఈ చిత్రంతో రామ్ చరణ్ భారీ విజయాన్ని అందుకొని తన బాక్సాఫీస్ సత్తాను మరోసారి నిరూపించుకుంటారని అభిమానులు, ట్రేడ్ వర్గాలు ఆశిస్తున్నాయి.






# ఐవరీ చీరలో అప్సరసలా జాన్వీ.. 'పెద్ది' ప్రమోషన్లలో స్పెషల్ అట్రాక్షన్!

**'పెద్ది' సినిమా ప్రమోషన్లలో జాన్వీ కపూర్ కొత్త లుక్**

**డిజైనర్ అనామికా ఖన్నా రూపొందించిన ఐవరీ శారీలో మెరుపులు**

**కేప్-స్టైల్ పల్లుతో సంప్రదాయానికి ఆధునికత జోడింపు**

**సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న జాన్వీ లేటెస్ట్ ఫొటోలు**

**జూన్ 4న రామ్ చరణ్ 'పెద్ది' చిత్రం విడుదల**

యువ నటి జాన్వీ కపూర్ తన రాబోయే చిత్రం 'పెద్ది' ప్రమోషన్లలో భాగంగా తన స్టైలిష్ లుక్స్‌తో అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు. తాజాగా ప్రముఖ డిజైనర్ అనామికా ఖన్నా ప్రత్యేకంగా రూపొందించిన ఐవరీ రంగు చీరలో ఆమె అచ్చం దేవకన్యలా కనిపించి ఫ్యాషన్ ప్రియులను మంత్రముగ్ధులను చేశారు.తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ ఫొటోలను పంచుకుంటూ, "హెలో ఫ్రమ్ యువర్ జాను పాపా" అంటూ సరదా క్యాప్షన్‌ను జోడించారు. సున్నితమైన ఎంబ్రాయిడరీతో, షీర్ ఫ్యాబ్రిక్‌పై డిజైన్ చేసిన ఈ చీరలో ఆమె అప్సరసను తలపించారు. ఈ చీరకట్టులో డ్రామాటిక్ కేప్-స్టైల్ పల్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దీనికి జత చేసిన స్కాల్ప్‌డ్ లేస్ బోర్డర్లు సంప్రదాయానికి ఆధునికతను జోడించాయి. దీనికి మ్యాచింగ్‌గా హెవీ ఎంబ్రాయిడరీతో కూడిన స్వీట్‌హార్ట్ నెక్‌లైన్ బ్లౌజ్‌ను ధరించారు. రామ్ చరణ్ హీరోగా, బుచ్చిబాబు సానా దర్శకత్వంలో 'పెద్ది' చిత్రం తెరకెక్కుతోంది. ఈ యాక్షన్ డ్రామాకు ఏ.ఆర్. రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. జూన్ 4న ఈ సినిమా విడుదల కానుంది. ప్రమోషన్లలో భాగంగా బెంగళూరు, ఢిల్లీ వంటి నగరాల్లో జాన్వీ తన ఎథ్నిక్ లుక్స్‌తో ఆకట్టుకుంటున్నారు. స్టైలిస్ట్ మేగన్ కాన్సెసియో స్టైల్ చేసిన ఈ లేటెస్ట్ లుక్, ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంది.